www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
07.01.2024
సంపుటి:2 సంచిక:78

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక




## మెట్రోతో 'రియల్' పరుగులు

- నలుదిశల కొత్త మార్గాల్లో మెట్రో విస్తరణ
- మెరుగైన రవాణా, ఇన్ ఫ్రా ప్రాజెక్టులతో మారనున్న రియల్ ఎస్టేట్ స్వరూపం
- హైదరాబాద్ భవిష్యత్ రియాల్టీపై సానుకూల ప్రభావం



## ఆదిత్య ఎల్-1 సక్సెస్

- లగ్రాంజ్ పాయింట్‌కు స్పేస్ క్రాఫ్ట్
- 127 రోజులు.. 15 లక్షల కిలోమీటర్ల జర్నీ
- 2023 సెప్టెంబర్ 2న ఇస్రో ప్రయోగం..
- 2024 జనవరి 6న సక్సెస్
- ఇస్రో చరిత్రలో మరో మైలు రాయి
- భారత్ సిగలో మరో కలికితురాయి
- ప్రధాని నరేంద్రమోదీ ప్రకటన

**విశాల భారతి, నేషనల్‌బ్యూరో:**

ఇస్రో చరిత్రలో మరో మైలురాయిని అందుకుని గొప్ప ఘనత సాధించింది. సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు గానూ ఇస్రో చేపట్టిన ఆదిత్య ఎల్ 1 ప్రయోగం విజయవంతంగా పూర్తయింది. నిర్దేశించిన లగ్రాంజ్ పాయింట్‌లోని హాలో కక్ష్యకు వ్యోమనౌక చేరినట్లు ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. భారత్ మరో మైలురాయిని దాటిందని భారత తొలి సోలార్ అబ్జర్వేటరీ ఆదిత్యఎల్ 1 గమ్యస్థానానికి చేరుకుందని ట్వీట్ చేశారు. అత్యంత సంక్లిష్టమైన అంతరిక్ష యాత్రలను గ్రహించడంలో మన శాస్త్రవేత్తల అంకిత భావానికి ఇది నిదర్శనమన్నారు. ఈ అద్భుత విజయం సాధించిన శాస్త్రవేత్తలకు అభినందనలన్న ఆయన మానవాళి ప్రయోజనాల కోసం శాస్త్రసాంకేతిక రంగంలో కొత్త శిఖరాలకు చేరుకునే మన ప్రయాణం కొనసాగుతుందన్నారు.
లగ్రాంజ్ పాయింట్ భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. భూమికి, సూర్యుడికి మధ్య గల దూరంలో ఇది కేవలం ఒక శాతం మాత్రమే. ఆ ప్రదేశంలో ఉంటే సూర్యుడిని ప్రతీ క్షణం పరిశీలించేందుకు వీలవుతుందని ఇస్రో గతంలో తెలిపింది. అక్కడ సూర్యగ్రహణ ప్రభావం ఉండదని పేర్కొంది. ఆదిత్య L1ను పీఎస్ఎల్వీ సీ57 వాహకనౌక ద్వారా గతేడాది సెప్టెంబర్ 2న ఇస్రో

..మిగతా 2 లో



# పారిశ్రామికవేత్తల ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ

- మూడు క్లస్టర్లుగా తెలంగాణ
- హైదరాబాద్ తరహా రాష్ట్రమంతటా అభివృద్ధి
- టార్గెట్-2050 గా ఇండస్ట్రియల్ కారిడార్ల నిర్మాణం
- మెగా మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కసరత్తు
- తమ ప్రభుత్వానిది ఫ్రెండ్లీ ఇండస్ట్రియల్ పాలసీ
- సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవిష్యత్ లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సెక్రటేరియట్ లో భారత పారిశ్రామిక సమాఖ్య (సీఐఐ) ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే.. 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

**ఫ్రెండ్లీ పారిశ్రామిక పాలసీ**

పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా

..మిగతా 2 లో



### మెట్రో రైల్‌పై క్లారిటీ..

సీఐఐ ప్రతినిధుల సమావేశంలో మెట్రో రైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టతను ఇచ్చారు. గతంలో గచ్చిబౌలి – శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు 32 కిలోమీటర్ల మేర ప్రణాళికలు రూపొందించారు. దానివల్ల సామాన్య జనాలకు పెద్దగా ఉపయోగం లేదని భావించిన రాష్ట్ర సర్కార్.. గచ్చిబౌలి, జూబ్లిహిల్స్ ప్రాంతాలను కలుపుతూ కొత్త ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో సర్వే చేసిన గౌలిగూడ – ఫలక్‌నామా – ఏయిర్ పోర్టు రూట్, ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టు రూట్‌ను ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేందుకు అవకాశాలు వున్నాయని అన్నారు ముఖ్యమంత్రి. ఈ ప్రాంతాల నుంచి అరబ్ దేశాలకు అధికంగా వెళుతుంటారని, విదేశాలకు వెళ్లే వారి కుటుంబాలు ఎయిర్ పోర్టుకు వెళ్లి సెండాఫ్ ఇస్తుంటారని అందుకే ఈ రూట్ చాలా వినియోగకరంగా వుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



### మాజీ రాష్ట్రపతిని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

విశాల భారతి, స్టేట్ బ్యూరో:హైదరాబాద్ రాజ్‌భవన్‌లో శనివారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చిన క్రమంలో సీఎం వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా సీఎం కోవింద్‌కు వీణను బహుకరించారు. అనంతరం కాసేపు వివిధ అంశాలపై వారు చర్చించారు. కాగా, జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ వచ్చిన మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను సీఎం రేవంత్ రెడ్డి కలిసినట్లు సమాచారం.



## 'రైతు బంధు' ఆలస్యం చేయొద్దు

- వరి నాట్ల కాలం త్వరగా పెట్టుబడి సాయమందించాలి
- రోజువారీగా స్పీడ్‌గా నిధులు విడుదల చేయాలి
- అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి 'తుమ్మల'

..మిగతా 2 లో



## బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజాపాలన దరఖాస్తులు

- ఆరు నూరైనా గ్యారంటీలు అమలు చేస్తాం
- రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి.. ఏడు కోట్ల అప్పు చేసిన్రు
- ప్రభుత్వం ఫెయిలైందనడం బీఆర్ఎస్అవివేకం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కామెంట్స్

**విశాల భారతి, ఖమ్మం/ స్టేట్‌బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'భట్టి' మాట్లాడుతూ... 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోతే బాగుంటుందని.. బీఆర్ఎస్, బీజేపీ కలలు కంటున్నాయని

..మిగతా 2 లో

## 1, 25, 84, 383 ప్రజాపాలన దరఖాస్తులు

- రాష్ట్రంలో ముగిసిన 'అభయ హస్తం' అప్లికేషన్ల స్వీకరణ
- మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసమే ఎక్కువ..
- ఈ నెల 17 లోగా డేటా ఎంట్రీ పూర్తి.. తర్వాత లబ్ధిదారుల ఎంపిక
- దరఖాస్తులు ఇవ్వని వారు ఆందోళన చెందొద్దు
- మండల ఆఫీసుల్లో అప్లికేషన్లు స్వీకరిస్తామన్న ప్రభుత్వం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో రేవంత్ సర్కార్ నిర్వహించిన ప్రజాపాలన శనివారంతో ముగిసింది. ఆరు గ్యారంటీల అమలు కోసం గ్రామ, వార్డు సభల ద్వారా.. ప్రజల నుంచి అధికారులు నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. అయితే పది రోజులు నిర్వహించిన ఈ ప్రజాపాలన కార్యక్రమంలో.. భారీగానే దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెప్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. 'ఆరు గ్యారంటీ' పథకాల అమలు కోసం డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించిన ప్రభుత్వం.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ప్రజల నుంచి భారీ స్పందన లభించిన విషయం తెలిసిందే. అయితే.. పది రోజుల్లో మొదటి




రెండు మూడు రోజులు.. చివరి రోజుల్లో భారీగా ప్రజలు తమ దరఖాస్తులు ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రజాపాలన గడువు ముగియగా.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కలిపి మొత్తంగా సుమారు కోటి 30 లక్షల దరఖాస్తులు వచ్చి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కాగా.. ఈ ప్రజాపాలనలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లతో పాటు కొత్త రేషన్

..మిగతా 2 లో



## ఫార్ములా రేస్ అభిమానులకు షాక్

- నగరంలో 10 న జరగాల్సిన రేసు రద్దు
- 'ఎక్స్' వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ మండిపాటు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


## బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే
# ప్రజాపాలన దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

.. వారి కలలను నిజం కానివ్వబోమని త్వరలోనే హామీలను అమల్లోకి తీసుకువస్తామని చెప్పారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ ఆవిర్భవించిందని.. అదే రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఎన్నికల ముందు ప్రకటించామని హామీలను తప్పకుండా అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసించారని అందుకనే ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

**రాష్ట్ర ఖజానాను బీఆర్ఎస్ ఖాళీ చేసింది**

అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాకముందే ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ నాయకులు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉండి అర్హులైన ఏ ఒక్కరికీ కూడా ఇంటి స్థలం ఇవ్వలేదని.. కొత్త ఇళ్లను నిర్మించలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్‌తరాలను తాకట్టుపెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రాలను విడుదల చేశామని చెప్పారు. కరెంటు కావాలా..? కాంగ్రెస్ కావాలా..? అన్న బీఆర్ఎస్‌కు చెంపపెట్టు లాగా 'కరెంటు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అని ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. విద్యుత్‌రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారాన్ని గత ప్రభుత్వం మోపినప్పటికీ.. ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**బరాకత్‌గూడెంలోని ఆలయంలో భట్టి విక్రమార్క పూజలు**

సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాకత్‌గూడెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకపూజలు చేశారు. స్థానిక కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ చరిత్రను ఉప ముఖ్యమంత్రికి పూజారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1, 25, 84, 383 ప్రజాపాలన దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

కార్డుల కోసం ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పది రోజుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు.. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేయనున్నారు. ఈ ప్రక్రియను ఈ నెల 17న పూర్తి చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డేటా ఎంట్రీ పూర్తయిన తర్వాత.. ఆరు గ్యారంటీల్లోని పథకాల లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే.. ఆధార్ కార్డులో మార్పుల వల్లనో.. లేదా స్థానికంగా అందుబాటులో లేకపోవడం వల్లనో చాలా మంది ప్రజాపాలనలో దరఖాస్తులు ఇవ్వలేకపోయారు. అయితే.. అలాంటి వాళ్లు.. తమకు పథకాలు వర్తించవేమోనని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ ముగిసినా ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి నుంచి తహసీల్దార్, ఎంపీడీవో ఆఫీసుల్లో అప్లికేషన్లను స్వీకరించనున్నారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు.



# ప్రజా పాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, విశాల భారతి:**
నారాయణఖేడ్ మున్సిపల్ లోని 15వ వార్డు నెహ్రూ నగర్ ప్రజా పాలనలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలలో పేదలకు సంబంధించిన ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. శాసనసభ్యులు పట్లోల సంజీవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజల పక్షాన, ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా అధికారులు, కాలనీ , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా రేస్ అభిమానులకు షాక్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఫార్ములా రేస్ అభిమానులకు షాక్ తగిలింది. హైదరాబాద్‌లో జరగాల్సిన ఫార్ములా ఈ రేస్‌ను రద్దు చేశారు నిర్వాహకులు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తప్పుపడుతూ .. ఫార్ములా ఈ ఆపరేషన్స్ ప్రకటన రిలీజ్ చేసింది. హోస్ట్ సిటీ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు ఆ సంస్థ తెలంగాణ మున్సిపల్ శాఖకు నోటీసులు ఇచ్చింది.

**ఫిబ్రవరి 10న జరగాల్సిన రేసు రద్దు**

ఈరేస్ సీజన్ 10కు చెందిన నాలుగవ రౌండ్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 10వ తేదీన జరగాల్సి ఉంది. అయితే ఆ రేస్‌ను రద్దు చేస్తున్నట్టు ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన మున్సిపల్ శాఖ.. హోస్ట్ సిటీ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 30వ తేదీ జరిగిన ఒప్పందాన్ని మున్సిపల్ శాఖ ఉల్లంఘించినట్టు ప్రకటనలో పేర్కొంది. అందుకే ఫార్ములా ఈరేస్‌ను రద్దు చేస్తున్నట్టు తెలిపింది ఫార్ములా ఈ ఆపరేషన్స్. ఈ మేరకు మున్సిపల్ శాఖకు నోటీసులు జారీ చేసింది. కాంట్రాక్టును మున్సిపల్ శాఖ ఉల్లంఘించినందుకు నోటీసులు ఇచ్చినట్లు తెలపింది. హోస్ట్ సిటీ అగ్రిమెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు ఎఫ్‌ఈవో ప్రకటించింది.

**అక్టోబర్ 30న మొదటిసారి రేసు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఫార్ములా ఈ సంస్థ ఈ ప్రిక్స్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్లతో కలిసి 2023, అక్టోబర్ 30న రేసింగ్‌కు సంబంధించి ఒప్పందం చేసుకున్నారు. కానీ ప్రస్తుతం తెలంగాణ సర్కార్ ఆ ఒప్పందాన్ని బ్రేక్ చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఫార్ములా ఇరేసింగ్ మెక్సికోకు తరలి పోయింది. హైదరాబాద్‌కి బదులుగా హాంకుక్ మెక్సికో సిటీలో ఈ రేస్ నిర్వహించనున్నట్లు ఫార్ములా సంస్థ తెలిపింది. సీజన్ 10 రేస్‌లు జరగనున్న నగరాల్లో టోక్యో, షాంఘై, బెర్లిన్, మొనాకో, లండన్ నగరాలు ఉన్నాయి. జనవరి 13వ తేదీ నుంచి ఈ సీజన్ ప్రారంభంకానుంది. మెక్సికోలోని హాంకూక్‌లో తొలిరేస్ జరుగుతుంది.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫార్ములా ఈ చీఫ్ చాంపియన్‌షిప్ ఆఫీసర్ ఆల్బర్టో లాంగో అసంతృప్తి**

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కారు తీసుకున్న నిర్ణయం తమను నిరాశపరిచినట్లు ఫార్ములా ఈ చీఫ్ చాంపియన్‌షిప్ ఆఫీసర్ ఆల్బర్టో లాంగో తెలిపారు. అందుకే భారత్‌లో మోటర్‌స్పోర్ట్స్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసినట్టు ప్రకటించారు. వరల్డ్ చాంపియన్‌షిప్ రేస్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడం కీలకమని, కానీ దురదృష్టవశాత్తు తెలంగాణలో ఏర్పడ్డ కొత్త సర్కార్ నిర్ణయం వల్ల ఆ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నట్లు.. ఫార్ములా ఈ చీఫ్ చాంపియన్‌షిప్ ఆఫీసర్ ఆల్బర్టో తెలిపారు. కాగా.. గత ఏడాదిలో ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ దగ్గర జరిగిన ప్రారంభోత్సవ రేస్ చాలా సక్సెస్ అయ్యిందని నిర్వాహకులు చెప్పారు. ఆ రేస్ వల్ల ఆ ప్రాంతంలో సుమారు 84 మిలియన్ల డాలర్ల ఆర్థిక ప్రగతి జరిగిందని ఫార్ములా ఈ సీఈవో జెఫ్ డోడ్స్ తెలిపారు. భారతీయ భాగస్వాములు మహేంద్ర, టాటా కమ్యూనికేషన్స్ సంస్థలను అసంతృప్తికి గురి చేసినట్లు అయిందన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ చర్య**

ఫార్ములా రేసు రద్దుపై కేటీఆర్ కూడా స్పందించారు. ఇది నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన, తిరోగమన నిర్ణయమే అని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ఇప్రిక్స్ వంటి ఈవెంట్‌లు ప్రపంచవ్యాప్తంగా మన నగరం దేశం బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతాయని తెలిపారు. భారతదేశానికి మొదటిసారిగా ఫార్ములా ఇప్రిక్స్‌ని తీసుకురావడానికి తాము చాలా కష్టపడ్డామని చాలా సమయాన్ని వెచ్చించామన్నారు. ఈ ప్రపంచంలో హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగా చూపించడానికి, ఔత్సాహికులు, తయారీదారులు స్టార్టప్‌లను ఆకర్షించడానికి ఫార్ములా రేసును ఓ సాధనంగా చేసుకున్నట్టు వెల్లడించారు. అలాంటి ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పాత పథకాల రద్దు..
# కొత్త స్కీమ్స్ వాయిదా!

- ఫార్ములా ఈ రేస్ రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- ఈ రేస్ రద్దుపై 'ఎక్స్' వేదికగా కేటీఆర్ ఫైర్
- రాష్ట్రాభివృద్ధికి తిరోగమన నిర్ణయమంటూ ట్వీట్
- బీఆర్ఎస్ స్కీమ్స్‌పై కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్న హరీశ్‌రావు
- 'కేసీఆర్ కిట్'గుర్తు చెరిపేయడంపై తీవ్ర విమర్శలు
- విపరీత చర్యలపై ఉద్యమించాలని క్యాడర్‌కు పిలుపు
- పాలక, ప్రతిపక్షాల మధ్య ముదురుతున్న పాలసీల పంచాయితీ

" తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెల రోజులు కూడా నిండక ముందే పాలక ప్రతిపక్షాల మధ్య పాలసీల పంచాయితీ షురూ అయ్యింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ విపక్ష బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధమవుతోంది. అదే స్థాయిలో అధికార కాంగ్రెస్ రివర్స్ కౌంటర్ ఇస్తోంది. గ్యారంటీల అమలులో ఆలస్యం చేస్తోందంటూ ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్‌పై యుద్ధం ప్రకటించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శల్లో ఘాటు పెంచింది. తాజాగా హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ రద్దును చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ కేటీఆర్ శనివారం ట్వీట్ చేయడం పొలిటికల్‌గా హీట్ పెంచింది. ఈవీ పెట్టుబడుల ఆకర్షణకు.. గత ప్రభుత్వం చర్యలు తీసుకుంటే.. ప్రస్తుత ప్రభుత్వం తిరుగోమన దిశగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు.



విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

బీఆర్ఎస్‌ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందంటూ ప్రతిపక్ష నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. శనివారం పెద్దపల్లిలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్ మీద కేసీఆర్ గుర్తును చెరిపేస్తోందని.. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ విపరీత చర్యలపై ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వతీరు చూస్తే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే.. అసలు కథ ముందుంది.. అంటూ హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఎమ్మెల్యేమంతా బస్సు పట్టుకుని బాధితుల దగ్గరకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని.. తెలంగాణ కోసం ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని గుర్తుచేశారు. పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఈ ఇద్దరు నేతలు.. సంక్షేమ పథకాలను రద్దు చేస్తే ప్రజల తరఫున పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ '420' మోసపూరిత హామీలిచ్చిందంటూ ఇప్పటికే బీఆర్ఎస్‌పార్టీ ఒక బుక్‌లెట్ కూడా రిలీజ్ చేసింది. తాజాగా నిరసన పిలుపుతో ప్రతిపక్ష పార్టీ ఈ హీట్ మరింత పెరిగింది. అయితే, బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలతో అంతే ఘాటుగా కాంగ్రెస్‌పార్టీ కౌంటర్‌ఇచ్చింది. తమ ప్రభుత్వానికి ఎప్పుడేం చేయాలో ప్రణాళిక ఉందనీ.. ఓర్వలేనితనంతోనే బీఆర్ఎస్ కక్ష సాధిస్తోందనీ మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వం శ్రద్ధపెట్టిందనీ, పది రోజుల కొత్త ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ చేసిన '420' ఆరోపణలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటికే మెట్రో విస్తరణ, ఫార్మా సిటీ ప్రాజెక్టులు రీడిజైన్లు మారాయి. పలు భవనాల పేర్ల మార్పులు, పలు పథకాల వాయిదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి తరుణంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మొదలైన మాటల యుద్ధం ఎక్కడికి దారితీస్తుందో చూడాలి.

# పారిశ్రామికవేత్తల
# ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడికి రక్షణ కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని అన్నారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం కూడా ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు.

**మూడు క్లస్టర్లుగా అభివృద్ధి**

ఈ పారిశ్రామిక పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్ గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్ గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మా సిటీగా కాకుండా ఫార్మా విలేజీలను డెవెలప్ చేస్తామన్నారు. ఓఆర్ఆర్ పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా, పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని అభివృద్ధి చేసే ప్రణాళికలను తమ ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు.

**రాజకీయాలు, అభివృద్ధి వేరు..**

జహీరాబాద్ లో ఐటీ, ఫార్మా, హెల్త్ తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్ లో అపారమైన అవకాశాలున్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. ఎన్నికలు, రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల వృద్ధికి సహకరించదని, అపోహలు అవసరం లేదని, ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను ఆఫీసు లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తమతోనూ, ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు.

**వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్**

ఫార్మాసిటీపై ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయి. ఇది ఒకే చోట కాకుండా ఫార్మా విలేజీలు అభివృద్ధి చేస్తాం. ఓఆర్ఆర్‌కు 14 రేడియల్ రోడ్లు, 12 హైవేల కనెక్టివిటీ ఉంది. ఓఆర్ఆర్, హైవేలకు దగ్గరలో ఉండేలా.. సుమారు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రజల జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ పరిశ్రమలు ఉండాలి.

**సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తాం**

జహీరాబాద్‌లో ఐటీ, ఫార్మా, హెల్త్, ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, ఆర్గానిక్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. రక్షణ, నావికా రంగం పరికరాల తయారీకి అపార అవకాశాలున్నాయి. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తాం. సోలార్ ఎనర్జీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం అందిస్తాం. రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా యువతను భారంగా భావించడం లేదు. పారిశ్రామిక అభివృద్ధిలో వారు భాగస్వాములు అయ్యేలా చూస్తాం. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు స్కిల్స్ వర్సిటీ పెడతాం. ఇక్కడ డిగ్రీలు పొందిన వారికి ఉపాధి లభించేలా ఉండాలి. ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునేలా యువత సామర్థ్యాలు పెంచుతాం'' అని పేర్కొన్నారు.

**రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు..**

వెల్‌స్పన్ గ్రూప్ ఛైర్మన్ బి.కె.గోయెంకా సీఎం రేవంత్‌ను కలిశారు. తెలంగాణలో ఐటీ సేవల రంగంలో రూ.250 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత తెలిపారు. వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఐటీ అభివృద్ధికి సిద్ధంగా ఉన్నట్లు సీఎంకు వివరించారు.

**స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు**

రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, గత ప్రభుత్వం తరహాలో వీరిని తాము భారంగా భావించటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృద్ధిలో పాలు పంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, సిఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సి. శేఖర్ రెడ్డి, అనిల్ కుమార్, డాక్టర్ మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీమతి సుచిత్రా కె ఎల్లా, శ్రీమతి వనిత దాట్ల, రాజు, సంజయ్ సింగ్, ప్రదీప్ ధోబాలే, శక్తి సాగర్, వై హరీష్ చంద్ర ప్రసాద్, గౌతమ్ రెడ్డి, వంశీకృష్ణ గద్దం, శివప్రసాద్ రెడ్డి రాచమల్లు, రామ్, చక్రవర్తి, షైక్ షామి ఉద్దీన్, వెంకటగిరి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఆరోగ్యం, ప్రజా రవాణాకు పెద్ద పీట..**

హైదరాబాద్ చుట్టూ నాలుగు వైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ డంప్ యార్డుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికంతటికి జవహర్ నగర్‌లో ఒకే ఒక డంప్ యార్డు దిక్కైంది. ప్రతిరోజు సుమారు 8 వేల టన్నుల చెత్తను జవహర్ నగర్ డంప్ యార్డుకు చేరవేస్తున్నారు. డంప్ యార్డ్ వల్ల వాయు కాలుష్యం, దుర్వాసన వంటి వాటితో చుట్టు ప్రక్కల వుండే జనానికి ఇబ్బందికరంగా మారింది. కాలుష్యాన్ని తగ్గించే విధంగా సిటీకి దూరంగా గతంలో శంషాబాద్, మెదక్ వైపు డంప్ యార్డులను తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందుకోసం సైట్‌లను పరిశీలించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి ప్రజలకు ఇబ్బందికరంగా లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. చెత్త ద్వారా 15 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని, ఇందుకు గాను టీఎస్ఎస్పీడీసీఎల్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చెత్తను సాధ్యమైనంతవరకు రీసైకిల్ చేయాలని అన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలందిస్తామన్నారు.

### సీఎం ఆఫీసు మార్పు!

తెలంగాణ డా.అంబేద్కర్ సచివాలయంలో 6వ అంతస్తులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని 9వ అంతస్తుకు మార్చుకునే యోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 9వ అంతస్తును సీఎం రేవంత్ పరిశీలించారు. 9వ అంతస్తులో ఆఫీసుకు జీఏడీ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి లక్కీ నెంబర్ 9 కావడంతో 9వ అంతస్తుకు తన ఆఫీసును మార్చుకుంటున్నారంటున్నాయి సచివాలయ వర్గాలు.

### మూసీ నది పరీవాహక ప్రాంతం

మూసీ నది పరీవాహక ప్రాంతాన్ని తొలి దశలో 55 కిలోమీటర్ల మేర మెట్రో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రింగ్ రోడ్ టూ రింగ్ రోడ్ మొత్తం ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం అన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఐకానిక్ డిజైన్లలతో అమ్యూజ్ మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్స్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్‌లతో అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నెలకొన్న చారిత్రాత్మక కట్టడాలైన చార్మినార్, గొల్కొండ, సెవెన్ టూంబ్స్, తారామతి బారాదరి వంటి వాటిని అనసంధానిస్తూ ఒక టూరిజం సర్క్యూట్‌ను రూపొందించాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పిపిపి మోడల్ లో పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాత్రి సమయం ఆహ్లాదకరంగా గడిపేందుకు సౌకర్యాలు కల్పించేందుకు పరిశీలించాలన్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యాములను నిర్మించి వాటర్ ఫౌంటెన్స్, వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఫైవ్ స్టార్ హోటల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకారమందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# 'రైతు బంధు' ఆలస్యం చేయొద్దు

- వరి నాట్ల కాలం త్వరగా పెట్టుబడి సాయమందించాలి
- రోజువారీగా స్పీడ్‌గా నిధులు విడుదల చేయాలి
- అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి 'తుమ్మల'

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శనివారం రైతు బంధు నిధుల విడుదల పై ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి, వ్యవసాయ శాఖ కార్యదర్శి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటి వరకు 40 శాతం మంది రైతులకు రైతు బంధు అందించామని, 27 లక్షల మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలలోకి రైతుబంధు జమ చేశామని తెలిపారు. వరి, ఇతర యాసంగి పంటల నాట్లు, సాగు ముమ్మరంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతునందున త్వరతిగతిన రైతుబంధు సొమ్ము జమ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశించారు. రోజు వారిగా నిధులు విడుదల జరిగేలా చూడాలని, వచ్చే సోమవారం నుండి అధిక సంఖ్యలో రైతులకు రైతుబంధు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయం నూతన ప్రభుత్వం యొక్క అత్యున్నత ప్రాధాన్యత అని, గత ప్రభుత్వం నుండి సంక్రమించిన క్లిష్టమైన ఆర్థిక పరిస్థితి ఉన్నా కూడా ఈ ప్రభుత్వం రైతు బంధును రైతులకు సకాలంలో అందచేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర రైతాంగం, ప్రజలు రైతుబంధు డబ్బుల విడుదల పై ఎటువంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

# ఆదిత్య ఎల్-1 సక్సెస్

మొదటిపేజీ తరువాయి

ప్రయోగించింది. పలు కక్ష్య పెంపు ప్రక్రియలు చేపట్టిన తర్వాత ఆ వ్యోమనౌక సూర్యుడి దిశగా ప్రయాణం కొనసాగించి 4నెలల తర్వాత లగ్రాంజ్ పాయింట్‌కు చేరింది. ఆదిత్య ఎల్1 ప్రయోగం ద్వారా భానుడిలో జరిగే మార్పులు, అవి అంతరిక్షంలో చూపే ప్రభావాన్ని అధ్యయనం చేసే వీలుంటుంది. ఒకవేళ లగ్రాంజ్ పాయింట్లో ఇస్రో ఆదిత్య L1ను విజయవంతంగా ప్రవేశ పెట్టకపోతే అది నియంత్రణ కోల్పోయి సూర్యుడి వైపుగా ప్రయాణిస్తూ ఉండేదని ఇస్రో ఛైర్మన్ గతంలో వెల్లడించారు. ఇందులో 7 పేలోడ్లు ఉన్నాయి. వీటిలోని విద్యుదయస్కాంత, కణ, అయస్కాంతక్షేత్ర డిటెక్టర్ల సాయంతో సూర్యుడి ఫోటోస్ఫియర్, క్రోమోస్ఫియర్‌తో పాటు సూర్యుడి వెలుపలి పొర అయిన కొరోనాను ఆదిత్య L1 అధ్యయనం చేస్తుంది. కొరోనా ఎలా వేడెక్కుతుంది, కరోనల్ మాస్ ఎజెక్షన్, అక్కడి ప్లాస్మా ఉష్ణోగ్రత, సాంద్రతల సమాచారాన్ని ఇస్రోకు అందిస్తుంది. సౌర డైనమిక్స్, సన్‌స్పాట్లు, సౌర విస్ఫోటనానికి దారితీసే ప్రక్రియల క్రమాన్ని తెలుసుకుంటుంది. ఈ అధ్యయనాల వల్ల సౌర తుపానులు సంభవించే అవకాశాలను ముందుగానే శాస్త్రవేత్తలు తెలుసుకునే వీలు ఉంటుంది.

సౌర తుపానుల నుంచి అంతరిక్షంలో ఉండే ఉపగ్రహాలను రక్షించేందుకు ఈ సమాచారం ఎంతగానో ఉపయోగపడుతుంది. స్పేస్ ఉండే శాటిలైట్లు అప్పుడప్పుడు సౌర తుపానుల ప్రభావానికి గురవుతుంటాయి. ఈ సమయాల్లో భూమిపై సమాచార వ్యవస్థ స్తంభించిపోతుంది. అలాంటి ముప్పును నివారించేందుకు ఈ ప్రయోగం కీలకం కానుందని ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్ చెప్పారు. అంతరిక్షంలో భారత్‌కు 50కిపైగా శాటిలైట్లు ఉన్నాయని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

విశాల భారతి Real Talk
రియల్ టాక్
REAL TALK
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




> రియల్ ఎస్టేట్ రంగానికి కేంద్రంగా ఉన్న వెస్ట్ సిటీలో జరిగిన అభివృద్ధి నగరంలోని అన్ని ప్రాంతాల్లో రెసిడెన్షియల్ ముఖ్యంగా కమర్షియల్ ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో పెట్టుబడులన్నీ ఐటీ కారిడార్ చుట్టూరా కేంద్రీకృతమయ్యాయి. ఇదే హైదరాబాద్ నగరంలోని ఇతర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్‌కు ప్రతికూలంగా మారుతుంది. ఇన్నాళ్లు ఆ ప్రాంతానికి మాత్రమే వినియోగదారులు, రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థలన్నీ ప్రాధాన్యతనిచ్చాయి. ఈ కారణంతో నగరంలో రియాల్టీ ధరలు, ఆయా ప్రాంతాల అభివృద్ధికి అనుగుణంగా క్రయవిక్రయాలు జరగడంతో... ధరల్లో భారీ వ్యత్యాసం చోటుచేసుకున్నది. ఒకనొక సమయంలో ప్రభుత్వాలు నియంత్రించలేనంత స్థాయిలో ధరల వ్యత్యాసానికి కారణమైంది. దీంతోపాటు పెరుగుతున్న జనసాంద్రత, తగ్గిపోతున్న భూముల లభ్యత వంటి అంశాలు ముంబై, బెంగుళూరు నగరాలు ఎదుర్కొంటున్న పరిస్థితులకు తావిస్తున్నది. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో తెరమీదకు తీసుకువచ్చిన అప్పటి ప్రభుత్వాలు లుక్ ఈస్ట్ పాలసీని రూపొందించాయి. కానీ కార్యరూపంలోకి తీసుకురాలేకపోయాయి. దీనికి రవాణా, మెరుగైన మౌలిక వసతులే ప్రధాన ఆటంకంగా మారడంతో ఆ పాలసీ కూడా అటకెక్కింది. నగరం నలువైపులా అభివృద్ధికి, వెనుకబడిన ప్రాంతంగా మారిన సౌత్ సిటీ రూపురేఖలు మార్చడంలో తెరమీదకు వచ్చిన బుద్వేల్‌లో హైకోర్టు, కొత్త మార్గాల్లో మెట్రో విస్తరణ వంటి అంశాలు సానుకూలంగా మారనున్నాయి. ఇవే అంశాలు భవిష్యత్‌లో మారే హైదరాబాద్ రియల్ స్వరూపానికి ఆశాకిరణంగా నిలవనున్నాయి. ఇలాంటి ప్రతిపాదనలకు శాస్త్రీయ విశ్లేషణలు అత్యంత అవసరం. దేశంలోని ఇతర ప్రాంతాల్లో మెట్రో నిర్మాణం వలన కలిగిన ప్రభావాన్ని అంచనా వేసిన జెఎల్ఎల్ ఇండియా అర్బన్ సొల్యూషన్ సంస్థ గతంలోనే ఓ నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం మెరుగైన రవాణా వ్యవస్థ, ఆధునాతన మౌలిక వసతులు నగరాభివృద్ధికి అత్యంత కీలకమని, మెట్రో విస్తరించే ప్రాంతాల వెంబడి రియల్ ఎస్టేట్ రంగానికి బూస్టప్ నిస్తుందని వెల్లడైంది.

# మెట్రోతో 'రియల్' పరుగులు

- నలుదిశల కొత్త మార్గాల్లో మెట్రో విస్తరణ
- మెరుగైన రవాణా, ఇన్ ఫ్రా ప్రాజెక్టులతో మారనున్న రియల్ ఎస్టేట్ స్వరూపం
- హైదరాబాద్ భవిష్యత్ రియాల్టీపై సానుకూల ప్రభావం




| | | |
|---|---|---|
| 1 | Miyapur Metro Stn - BHEL – Patancheruvu | 14 km |
| 2 | MGBS – Falaknuma – Chandrayangutta – Mailardevpally Jn – P7 Road – Airport | 23 km |
| 3. | Nagole –LB Nagar –Owaisi Hospital – Chandrayangutta – Mailardevpally – Aramgarh – New High Court Site @ Rajendra Nagar on NH 44 | 19 km |
| 4 | Raidurg - Biodiversity Jn - IIIT Jn - ISB Road - Wipro Lake - American Consulate (Financial District) | 12 km |
| 5 | LB Nagar – Hayathnagar | 8 km |

**విశాలభారతి, హైదరాబాద్ :**

మెరుగైన రవాణా సదుపాయాలు, అత్యంత ఆధునికమైన మౌలిక వసతులే దేశంలో పట్టణాభివృద్ధికి కీలకం. ఉమ్మడి రాష్ట్రం నుంచి మొదలుకుంటే తెలంగాణ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఇవే ప్రామాణికంగా తీసుకుని చారిత్రక నగరాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాయి. ఈ క్రమంలో కొన్ని ప్రభుత్వాలు కొన్ని ప్రాంతాల అభివృద్ధికి పరిమితం కావడంతో.... పెరుగుదల ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కావడంతోపాటు, ఆ ప్రాంతంలోనే గణనీయమైన అభివృద్ధికి ఆస్కారం ఏర్పడింది. అదే సమయంలో మార్కెట్ లో పెరుగుదల తారాస్థాయికి చేరడంతో... కొనుగోళ్లపై డిమాండ్ ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా భూముల ధరలు భారీగా పెరగడంతో హైదరాబాద్ నగరానికి ఉన్న ఆఫర్డబులిటీ అనే అంశం క్రమంగా కరువైపోతున్నది. వెస్ట్ సిటీలో జరిగే క్రయవిక్రయాలను ఉదాహరణగా చూపుతూ ఇన్నాళ్లు భూముల ధరలు పెంచిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**మెట్రోతో రియల్ ధరలపై ప్రభావం...**

దేశంలోని పలు ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చిన మెట్రో ప్రాజెక్టులను ప్రామాణికంగా తీసుకుని గతంలో చేసిన అధ్యయనం ప్రకారం రియల్ ఎస్టేట్ ధరలపై భారీ ప్రభావాన్ని చూపింది. పట్టణ జనాభాలో ఉన్న జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడంతోపాటు, స్థిరమైన అభివృద్ధికి కాటలిస్ట్‌గా మారుతుందని గుర్తించారు. 2015 సంవత్సరంలో ఢిల్లీ, బెంగళూరులో మెట్రో లైన్ల విస్తరణతో పాటు చెన్నై మరియు జైపూర్‌లలో మెట్రో రైళ్లను ఆవిష్కరించారు. కోల్‌కతా 1984లో మెట్రో రైల్ ఉండగా, 1995లో ఢిల్లీ తర్వాత. కోల్‌కతా మరియు ఢిల్లీ విజయగాథలు బెంగుళూరు (2011), గుర్గావ్ (2013), ముంబై (2011), గుర్గావ్ (2013), హైదరాబాద్(2018) వంటి నగరాల్లో మెట్రోకు మార్గం సుగమం చేసింది. ఈ నగరాలు తమ మెట్రో కారిడార్‌ల వెంట మెట్రోలను అమలు చేసిన తర్వాత ఒకేవిధమైన సానుకూల మార్పును చూపుతాయి. మెట్రో కారిడార్‌లో భూమి విలువ పెరుగుదల, భూ వినియోగ మార్పు, సాంద్రత ద్వారా రియల్ ఎస్టేట్‌పై మెట్రో విస్తరణ నేరుగా ప్రభావం చూపుతుందని తేలింది. మెట్రో వంటి మాస్ ట్రాన్సిట్ సిస్టమ్‌లు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంతోపాటు, రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువలను పెంచుతాయి. మెట్రో దాని కారిడార్‌లోని రియల్ ఎస్టేట్‌పై ప్రభావం ప్రత్యక్షంగా ఉంది. వాస్తవానికి, మెరుగైన యాక్సెసిబిలిటీ కారణంగా రిటైల్, వాణిజ్య ప్రాంతాలు లాభపడ్డాయి. కానీ నివాస ప్రాంతాలు డ్యూయల్ డిమాండ్ డ్రైవర్‌ను అందుకుంది. దీనిఫలితంగా మెట్రో కారిడార్ ప్రాంతాల్లో గృహాలకు డిమాండ్ పెరగడం, అనువైన ప్రాంతాల్లో రియల్ కొనుగోళ్లను ఆకర్షిస్తాయని పేర్కొన్నాయని తేలింది. ఇందులో స్టేషన్‌లకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో రెసిడెన్షియల్ కంటే కమర్షియల్ ప్రాపర్టీల విలువ పెరిగిందని వెల్లడైంది. ల్యాండ్ పార్శిల్ ధరల విలువ కూడా మెట్రో స్టేషన్ల చుట్టూ పెరిగినట్లుగా గుర్తించారు. అదేవిధంగా మెట్రో స్టేషన్‌ల చుట్టూ రిటైల్, కార్యాలయ స్థలాలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. మెట్రోలకు సమీపంలో ఉన్న చాలా వాణిజ్య ఆస్తులు స్వతంత్ర నివాస యూనిట్లను అపార్ట్‌మెంట్‌లుగా మార్చడం, మిశ్రమ వినియోగ ఆస్తులను వాణిజ్య ఉపయోగంగా మార్చడం మరియు ఖాళీ స్థలంలో కొత్త అభివృద్ధి కారణంగా ఏర్పడతాయి. సాంకేతికంగా మెట్రోకు 1 కి.మీ చుట్టూతా రియల్ ప్రభావ బఫర్‌ను కలిగి ఉందని, గరిష్ట ప్రభావం 500 మీటర్ల లోపల తేలింది. సాధారణంగా ఒక నగరంలో లొకేషన్, భూ వినియోగం విలువ కంటే ఆస్తుల మార్కెట్ విలువ 50% కంటే ఎక్కువగా పెరిగినట్లుగా స్పష్టమైంది.



## హైదరాబాద్‌లోనూ పెరిగిన భూముల విలువ

కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మార్కెట్ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఈ నగరం IT మరియు వ్యాపారానికి కేంద్రంగా మారింది. ఈ వృద్ధికి ముఖ్యమైన కారణాలలో ఒకటి మెట్రో రైలు వ్యవస్థ అభివృద్ధి.2017లో పనిచేయడం మెట్రో రైలు పలు మార్గాలకు రవాణా సదుపాయాలను కల్పించింది. మరో మూడు మార్గాలతో కూడిన రెండో దశ ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానుంది. మెట్రో మార్గం ప్రారంభమైనప్పటి నుంచి మెట్రో స్టేషన్ల సమీపంలో ఉన్న ఆస్తుల విలువ పెరిగింది. ప్రజలు తమ ఇళ్ల నుండి కేవలం కొన్ని అడుగుల దూరంలో ఆధునిక, ఆధునిక రవాణా వ్యవస్థతో ఒక ప్రాంతం నుంచి మరోక ప్రాంతానికి సులభంగా ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై మెట్రో రైలు అభివృద్ధి కారణంగా మెట్రో స్టేషన్‌ల సమీపంలో నాణ్యమైన హౌసింగ్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంది. హైదరాబాద్‌లో మెట్రో వ్యవస్థ అభివృద్ధి రియల్ ఎస్టేట్ బూమ్‌ను తీసుకొచ్చింది. మెట్రో వ్యవస్థ ఫలితంగా నగరానికి కనెక్టివిటీ మరింత సౌకర్యవంతంగా మారిన వాస్తవం రియల్ ఎస్టేట్ మార్కెట్‌ను గణనీయంగా పెంచింది. దీంతో వాణిజ్య, నివాస ఆస్తుల విలువలను పెంచడానికి దారితీసింది. మియాపూర్, గచ్చిబౌలి, అమీర్‌పేట, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్ల మూలధన విలువలు బాగా పెరిగాయి. రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై మెట్రో రైలు అభివృద్ధి యొక్క మరో సానుకూల ప్రభావం బిల్డర్లు, డెవలపర్‌ల యొక్క కొత్త తరగతి ఆవిర్భావం. హైదరాబాద్‌లోని మెట్రో లైన్‌లకు సమీపంలో గృహాలకు పెరుగుతున్న మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా భవన నిర్మాణాలతో డెవలపర్లు ముందుకు వస్తున్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు అభివృద్ధి నగరం యొక్క రియల్ ఎస్టేట్ మార్కెట్ స్వరూపాన్ని మార్చి వేసింది.



# ప్రజా పాలనలో చివరి రోజు దరఖాస్తుల స్వీకరణ

**చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి**

**చేవెళ్ల, విశాల భారతి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు గ్రామస్తుల నుంచి గ్రామ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి దరఖాస్తుల స్వీకరణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీలు అందిస్తామని తెలిపారు. ప్రజలు అందించిన దరఖాస్తులను త్వరలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వెల్లడించారు. సాయంత్రం 5:00 వరకు దరఖాస్తుల స్వీకరణ గ్రామపంచాయతీ కార్యాలయంలో తీసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ వచ్చేస్తున్నారు

- వచ్చే నెలలో తెలంగాణ భవన్ కు వస్తారు
- పార్టీ ఓటమిపై సమీక్షిస్తారు
- లోక్ సభ ఎన్నికలపై చర్చిస్తారు
- మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,హైదరాబాద్:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వచ్చే నెలలో తెలంగాణ భవన్ కు వచ్చి రోజూ కార్యకర్తలను కలుస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. శనివారం హైదరాబాద్ లోని పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో కడియం శ్రీహరి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డి సహా పెద్దపల్లి నియోజకవర్గం నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షిస్తూనే, రాబోయే లోక్ సభ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై చర్చించారు. కేసీఆర్ కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని హరీష్ రావు ఈ సందర్భంగా తెలిపారు.

**ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని.. ఎవరూ అధైర్యపడొద్దని హరీష్ రావు పునరుద్ఘాటించారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం. మన సత్తా ఏంటో చూపిద్దాం. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా పని చేయాలి. ముమ్ముందు మంచి రోజులు వస్తాయి. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నడుస్తుంది.' అని వెల్లడించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా.. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్లే ఓడిపోయామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రద్దులు, వాయిదాలు అన్నట్లుగా నడుస్తోందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్మెల్యేలంతా బస్సు కట్టుకుని వెళ్లి సర్కారును నిలదీస్తామన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందంటూ హరీష్ రావు అన్నారు. ప్రభుత్వం ఇంకా రైతు బంధు డబ్బులు వేయలేదని.. ఇలా అయితే రైతులు వ్యవసాయం ఎలా చేయాలని నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామాలు చేశాం తప్ప రాజీ పడలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక చర్యలు అవలంభిస్తోందని ఆరోపిస్తూ, వాటిపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వం కేసీఆర్ కిట్లపై కేసీఆర్ గుర్తును తొలగించినా.. తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని అన్నారు. మరోవైపు, ప్రజలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం రద్దు చేస్తోందని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావు ఆరోపించారు. ఇలా చేయడాన్ని ఖండిస్తూ నిరసనలు చేపడతామని వెల్లడించారు. గృహలక్ష్మి, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలపై లబ్ధిదారుల తరపున ఒత్తిడి తెస్తామని అన్నారు. ఈ పథకాలు రద్దు చేయడమంటే బలహీన వర్గాలు, దళితులకు ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణాలకు కేటాయించిన నిధులు, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలకు వివరిస్తూ.. ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.





# ఎమ్మెల్యే నివాసంలో అయోధ్య రామ మందిర అక్షింతలు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అయోధ్య రామ మందిరం నుండి విచ్చేసిన అక్షంతలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులకు లలిత వైభవ ట్రస్ట్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు మోహన్ జోషి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, నరేష్ యాదవ్ పాల్గొన్నారు

# జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మమత బదిలీ

- ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ నియామకం



**విశాలభారతి,హైదరాబాద్:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మమతను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్‌గా నియమించారు. ఇక కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి అభిలాష అభినవ్ నియామకమయ్యారు.జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సైతం బదిలీ అయ్యారు. జీహెచ్ఎంసీలో శ్రీనివాస్‌రెడ్డి డెప్యూటేషన్‌ను రద్దు చేసింది. చేనేత, జౌళిశాఖ అదనపు డైరెక్టర్‌గా పాతచోటుకే చోటుకే ప్రభుత్వం బదిలీ చేసింది. ఇక శేరిలింగంపల్లి కొత్త జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ స్నేహ శబరీష్ నియామకమయ్యారు. జీహెచ్ఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకట రమణను మూసీ నది అభివృద్ధి సంస్థ ఎస్ఈగా బదిలీపై పంపింది. ప్రస్తుతం మూసీ అభివృద్ధి సంస్థ ఎస్ఈ మల్లికార్జునుడును ఈఎన్‌సీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.



# సీఎం రేవంత్ రెడ్డితో షర్మిల భేటీ

- కుమారుడి పెళ్లికి రావాలని ఆహ్వానం
- త్వరలో టీడీపీ చీఫ్ చంద్రబాబును కలిసే ఛాన్స్
- కుమారుడి పెళ్లి కార్డును అందించనున్న షర్మిల

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు షర్మిల శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఇటీవల పార్టీలో చేరిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డిని కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. రేవంత్ నివాసానికి వెళ్లిన షర్మిల తన కుమారుడి నిశ్చితార్థం, వివాహ మహోత్సవానికి రావాలంటూ సీఎంను ఆహ్వానించారు. దీనికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. షర్మిల త్వరలో టీడీపీ అధినేత, ఏపీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడిని కలుసుకుంటారని తెలుస్తోంది. కుమారుడి పెళ్లి కార్డును అందించడానికి రేపు లేదా ఎల్లుండి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్నట్లు సమాచారం. షర్మిల కుమారుడైన వైఎస్ రాజా రెడ్డి, ప్రియా అట్లూరిది ప్రేమ వివాహం. కులాంతర వివాహం కూడా. ఉన్నత చదువుల కోసం రాజా రెడ్డి.. అమెరికాకు వెళ్లినప్పుడు ప్రియా అట్లూరి పరిచయం అయ్యారు. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసింది. వారి ప్రేమ వివాహానికి అటు వైఎస్ షర్మిల అనిల్ కుమార్ దంపతులు, ఇటు ప్రియ అట్లూరి కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇదేనా అభివృద్ధి

- గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేస్తారా?
- దళితబంధుకు నిధులేవి?
- రైతు బంధు ఎప్పుడిస్తారు?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి,హైదరాబాద్:**
ఎన్నికల్లో దుష్ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేసేలా ఈ ప్రభుత్వం యోచిస్తోందని ఇదేనా సంక్షేమం అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశ పెడతారని ప్రజలు భావించారని.. అయితే వారి ఆశలు అడియాశలే అయ్యాయని ఎద్దేవా చేశారు. ఉన్న పథకాలనే తొలగిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ తెచ్చిన గృహలక్ష్మి పథకం రద్దు చేయడం వల్ల లక్షలాది మంది లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారని.. ఇప్పటికే కలెక్టర్లు వారికి అనుమతి పత్రాలు కూడా ఇచ్చారని అన్నారు. 'దళిత బంధు'కు నిధులు కేటాయించలేదని.. రైతు బంధు ఇవ్వడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఆదాయంపై అవగాహన లేకుండానే అడ్డగోలు హామీలు ఇచ్చారని విమర్శించారు. రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.2 లక్షల వరకూ మాఫీ చేస్తామని, దానిపైనే తొలి సంతకం అంటూ గొప్పగా చెప్పారని.. ఇప్పటివరకూ దీనిపై స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**'సీఎం వర్క్ చేస్తున్నారా.?'**

రాష్ట్ర ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకం రద్దు చేయడం సమంజసం కాదని కడియం శ్రీహరి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి తాము వ్యతిరేకం కాదని, గృహలక్ష్మి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నైనా చేర్చాలని అన్నారు. లేదంటే ఆ పథకాన్ని అలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 'ఖరీఫ్ వరి పంటకు బోనస్ ఇస్తామన్నారు. యాసంగికి కూడా ఇస్తారో లేదో తెలియదు. సీఎంకు ఎవరు బ్రీఫింగ్ ఇస్తున్నారో తెలియడం లేదు. ఆయన కనీసం వర్క్ చేయడం లేదనిపిస్తోంది. 6 గ్యారెంటీల్లో 13 హామీలున్నాయి. 2 హామీలు అమలు చేసి పత్రికా ప్రకటనలిస్తూ ప్రభుత్వం ప్రజా ధనం దుర్వినియోగం చేస్తోంది. నిరుద్యోగ భృతిపై కూడా మాట మార్చారు.' అంటూ మండిపడ్డారు.

**త్వరలోనే ప్రజల ముందుకు కేసీఆర్**

మరోవైపు, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వచ్చే నెలలో తెలంగాణ భవన్ కు వచ్చి రోజూ కార్యకర్తలను కలుస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షిస్తూనే, రాబోయే లోక్ సభ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై సన్నాహక సమావేశంలో చర్చించారు. కేసీఆర్ కోలుకుంటున్నారని, సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని హరీష్ రావు ఈ సందర్భంగా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని.. ఎవరూ అధైర్యపడొద్దని హరీష్ రావు పునరుద్ఘాటించారు. 'తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం. మన సత్తా ఏంటో చూపిద్దాం. పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్నికైవసం చేసుకునేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా పని చేయాలి. ముమ్ముందు మంచి రోజులు వస్తాయి. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నడుస్తుంది.' అని వెల్లడించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినా.. ప్రతిపక్షాల దుష్ప్రచారం వల్లే ఓడిపోయామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రద్దులు, వాయిదాలు అన్నట్లుగా నడుస్తోందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్

- సంక్రాంతి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలోని జూనియర్ ఇంటర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఈనెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు సెలవులు ఇస్తున్నట్లు రాష్ట్ర ఇంటర్ బోర్డు శనివారం ప్రకటించింది. తిరిగి 17వ తేదీన కాలేజీలు ప్రారంభమవుతాయని పేర్కొంది. సంక్రాంతి సెలవుల సమయంలో ఎలాంటి తరగతులు నిర్వహించరాదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. సెలవు రోజుల్లో ప్రైవేటు కాలేజీలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# రానున్న 3,4 రోజులు భారీ వర్షాలు

- పలు రాష్ట్రాల్లో వడగండ్ల వానలు పడే ఛాన్స్
- ఐఎండీ హెచ్చరిక



**విశాలభారతి,హైదరాబాద్:** రాగల మూడు, నాలుగు రోజులపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వడగండ్ల వాన పడే అవకాశం ఉన్నదని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది. తమిళనాడు, కేరళ, దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్ తీరాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతోపాటు, అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం ఉన్నదని ఐఎండీ తెలిపింది. అదేవిధంగా జమ్మకశ్మీర్, చండీగఢ్, ఢిల్లీతోపాటు హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 8, 9 తేదీల్లో సాధారణ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. రాజస్థాన్‌లో 8, 9 తేదీల్లో.. పశ్చిమ మధ్యప్రదేశ్‌లో 9వ తేదీన వడగండ్ల వానలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని ఆయా రాష్ట్రాలను హెచ్చరించింది.

# కాంగ్రెస్ తెలంగాణ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా రేవంత్ రెడ్డి

**ఏఐసీసీ సంచలన నిర్ణయం**


Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvenugopal.in@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD
NEW DELHI-110 011

PRADESH ELECTION COMMITTEE, TELANGANA

1. SHRI A. REVANTH REDDY - CHAIRMAN
2. SHRI BHATTI VIKRAMARKA MALLU
3. SHRI THATIPARTHI JEEVAN REDDY
4. SHRI N. UTTAM KUMAR REDDY
5. SHRI C. DAMODAR RAJA NARASIMHA
6. SHRI KUNDURU JANA REDDY
7. SHRI V. HANUMANTHA RAO
8. SHRI CHALLA VAMSHI CHAND REDDY
9. SHRI KOMATIREDDY VENKAT REDDY
10. SHRI DUDDILLA SRIDHAR BABU
11. SHRI PONGULETI SRINIVASA REDDY
12. SMT. DANSARI ANASUYA (SEETHAKKA)
13. SHRI Y. MADHU YASHKI GOUD
14. SHRI S.A. SAMPATH KUMAR
15. SMT. RENUKA CHOWDHURY
16. SHRI PORIKA BALRAM NAIK
17. SHRI JAGGA REDDY
18. DR. GEETHA REDDY
19. SHRI MOHD. AZHARUDDIN
20. SHRI M. ANJAN KUMAR YADAV
21. SHRI BOMMA MAHESH KUMAR GOUD
22. SHRI MOHD. ALI SABBIR
23. SHRI PREMASGAR RAO
24. SHRI PODEM VEERAIAH
25. SMT. M. SUNITHA RAO MUDHIRAJ

EX-OFFICIO MEMBERS

1. PRESIDENT PRADESH YOUTH CONGRESS
2. PRESIDENT, STATE NSUI
3. CHIEF ORGANISER, STATE SEVA DAL

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ రెడీ అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు మరో మూడు నెలల సమయం మాత్రమే ఉండటంతో ఏఐసీసీ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వివిధ రాష్ట్రాలకు ఎలక్షన్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీని ఇవాళ ప్రకటించింది. ఈ కమిటీ చైర్మన్‌గా ఆ పార్టీ స్టేట్ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డిని నియమించింది. ఈ కమిటీలో సీఎం రేవంత్ రెడ్డి సహా 25 మందికి చోటు కల్పించింది. డిప్యూటీ సీఎం భట్టి, జీవన్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహారెడ్డి, జానారెడ్డి, వీహెచ్, చల్లా వంశీచంద్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, మధుయాష్కీ గౌడ్, సంపత్ కుమార్, రేణుక చౌదరి, బలరాం నాయక్, జగ్గారెడ్డి, గీతారెడ్డి, అజారుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, ప్రేమ్ సాగర్ రావు, పొదెం వీరయ్య, సునీత రావులకు ఈ కమిటీలో చోటు కల్పించారు.వీరితో పాటు కమిటీలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులకు ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా ఆహ్వానం కల్పించింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, శుక్రవారం తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీని సైతం నియమించిన విషయం తెలిసిందే. ముగ్గురు సభ్యులతో కూడిన ఈ స్క్రీనింగ్ కమిటీకి హరీష్ చౌదరిని చైర్మన్‌గా అపాయింట్ చేసింది. కాగా, ఈ కమిటీ స్టేట్ కమిటీలు, సర్వే రిపోర్ట్‌ల ఆధారంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాల అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.

# హైకమాండ్ ఆదేశిస్తే ఎంపీగా పోటీచేస్తా

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**



**విశాలభారతి,హైదరాబాద్:** పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు. పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయన్నారు. ఆరు పథకాలు ఏ విధంగా అమలు చేస్తారో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తనపై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి.. గెలిచినట్టు తిరుగుతూ మేడ్చల్ నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. భారాసతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

# ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతర 'మేడారం'

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతర మేడారం అని అన్నారు మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మేడారం భక్తుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 75 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. అధికారుల అందరు సమన్వయంతో జాతర పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తుల ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. జనవరి నెల లాస్ట్ వరకు జాతర పనులు పూర్తి చేస్తామని, రాష్ట్రస్థాయిలో సీఎం డిప్యూటీ సీఎం తో జాతర పై ఒక రివ్యూ ఏర్పాటు చేస్తామన్నారు. జాతర జరుగు తేదీలతో మరొకసారి పోస్టర్లు విడుదల చేస్తామని ఆమె పేర్కొన్నారు.అంతేకాకుండా.. ప్రజాప్రతినిధులకు మినిస్టర్లకు, విఐపి లకు ప్రత్యేక ఆహ్వానం ద్వారా ఆహ్వానిస్తామని, కేంద్ర ప్రభుత్వం మేడారం జాతరకు ప్రత్యేక హోదా కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ములుగులో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రవళిరెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ సదానందం పాల్గొన్నారు





**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ ఈఎస్ఎల్‌నరసింహన్ భేటీ అయ్యారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన సీఎంతో పలు అంశాలపై చర్చించారు.**

విశాల భారతి, స్టేట్‌బ్యూరో

# వైసీపీకి అంబటి రాజీనామా

- వారం రోజుల్లోనే యూటర్న్
- గుంటూరు టికెట్ దక్కదని తెలియడంతో నిరాశ



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:** వైఎస్ఆర్‌సీపీకి షాక్‌ల మీద షాక్ ఇస్తున్నారు లీడర్లు. తాజాగా క్రికెట్ అంబటి రాయుడు షాక్ ఇచ్చారు. పార్టీలో జాయిన్ అయిన వారం రోజులకే పార్టీకి రాజీనామా చేసినట్టు ప్రకటించారు. వైఎస్ఆర్‌సీపీ నుంచి వైదొలగుతున్నట్టు సోషల్ మీడియా వేదికగా అంబటి రాయుడు ప్రకటించారు. కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉండబోతున్నట్టు తెలిపారు. ఆ తర్వాత భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానంటూ వెల్లడించారు. డిసెంబర్ 28వ తేదీన పార్టీలో వైసీపీలో చేరారు. సరిగ్గా పది రోజుల్లో పార్టీని వీడుతున్నట్టు తెలపడం సంచలనంగా మారింది. ఈ మధ్య కాలంలో వైసీపీ నేతల రాజీనామాలు తరచూ వినిపిస్తున్నాయి. టికెట్ రాదనుకున్న నేతలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తున్నారు. అవన్నీ ఒక ఎత్తైతే ఇప్పుడు అంబటి రాయుడు రాజీనామా మాత్రం చాలా డిఫరెంట్. ఎప్పటి నుంచో ఉన్న నేతలను పార్టీయే వదులుకుందని... జగన్ వద్దనుకోవడంతోనే వాళ్లంతా రాజీనామాలు చేస్తున్నారి సమర్థించుకోవచ్చు. కానీ అంబటి రాయుడు రాజీనామాను మాత్రం ఎలా సమర్థించుకుంటారో చూడాలి. కనీసం పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఒక్కసారైనా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా జాయిన్ అయిన పది రోజులకే ఇలా రాజీనామా చేయడం తెలుగు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారుతోంది.

# మహాశైవ క్షేత్రం పీఠాధిపతి రాక



**మునగాల, విశాలభారతి:** ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీలో ఉన్న ఇందిర వృద్ధా అనాధఆశ్రమంకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన శ్రీ కోటిలింగ మహా శైవ క్షేత్రం తాళ్లాయపాలెం పీఠాధిపతి అయోధ్య రామ మందిర నిర్మాణ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శ్రీశ్రీశ్రీ శివ స్వామి స్వామి రానున్నట్లు శ్రీ కోటిలింగ మహా శైవ క్షేత్రం అన్న సంతర్పణ కమిటీ అధ్యక్షులు వాస్తు నిర్మాణ్ చెరుకుమల్లి వెంకట నరసయ్య తెలిపారు. శనివారం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట నరసయ్య మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ శివ స్వామి హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎన్నో ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారని అలాగే వారు అయోధ్య రామ మందిర నిర్మాణం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా ఎన్నో సేవలందించారని ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలలో పనిచేసే వారికి తమ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ గురించి వారు చెప్పే సత్సంగాన్ని వినేందుకు హిందూ బంధువులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో జరిగే కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, ఆశ్రమం కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గా గజ్జల వెంకటరెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గజ్జల వెంకటరెడ్డి శనివారం నియమితులైనట్లు లేఖ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పార్టీ లో వివిధ బాధ్యతలు స్వీకరించి అనేక సేవలందిస్తూ పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి కృషి చేసినందుకు గాను తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన నియామానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖబర్దార్ ఎర్రం తిరుపతిరెడ్డి



**తొర్రూరు, విశాలభారతి:** పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పైన చేసిన ఆరోపణలను బేశరతగా ఉపసంహరించుకోవాలని లేదంటే తగిన గుణపాఠం పాలకుర్తి ప్రజలు చెబుతారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీజ్ అన్నారు. ఎర్రబెల్లి అనుచరుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీలో కోవర్ట్ గా పనిచేసిన ఎర్రం తిరుపతిరెడ్డి ఝాన్సీ రెడ్డి పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేసిందని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తనను గెలిపించుకున్న పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకోవడం కోసం ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు బాసటగా తన 74 ఎకరాలలో కమ్యూనికేషన్ స్కిల్ డెవలప్మెంట్ భవనం నిర్మాణాన్నితన సొంత ఖర్చులతో చేపడుతుంటే కళ్ళు ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు ఈ ఎర్రం తిరుపతిరెడ్డిని అడ్డుగా పెట్టుకొని తప్పుడు ఆరోపణలు చూపిస్తున్నారని వారు దుయ్యబడ్డారు. రాబోవు రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని నిత్యం ప్రజల వెంట ఉంటారని వారు తెలిపారు.



# ఆయుర్వేద వైద్య విధానం అనుసరణీయం

**తొర్రూరు, విశాలభారతి:** ఆయుర్వేద వైద్య విధానం అనుసరణీయమని మండల ఆయుర్వేద వైద్యురాలు నిరంజనీ జకోటియా తెలిపారు. తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజని జకోటియా మాట్లాడుతూ..ఆయుర్వేదంలో దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అస్తవ్యస్త జీవన విధానం, కొన్ని రకాల వ్యాధులకు స్టెరాయిడ్స్ వాడకం వల్ల మనలోని రోగనిరోధక శక్తి లోపించి షుగర్, ఒబేసిటీ, శ్వాసకోశవ్యాధులు, ఆర్థరైటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నామని, వీటికి రోగ నిరోధక శక్తిని పెంచే మందులతోను, పంచకర్మ క్రియల ద్వారా దేహాన్ని శుద్ధి చేసి జీవన శైలిలో మార్పుల ద్వారా శాశ్వత పరిష్కారానికి వీలవుతుందని వివరించారు. ఆయుర్వేద శాస్త్రానికి స్వస్థుడి ఆరోగ్యాన్ని కాపాడటం మొదటి కర్తవ్యం కాగా, అస్వస్థుడి వ్యాధిని తగ్గించటం రెండవ కర్తవ్యమన్నారు.వ్యాధి వచ్చాక మందులు వెదుక్కోవటం కన్నా అది రాకుండా ముందు జాగ్రత్త పడటం ఉత్తమమన్నారు.ప్రజాపాలనలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కర్కాలకు రాగా ఆయుర్వేదం పై డాక్టర్ నిరంజని ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రమేష్, స్థానికులు పాల్గొన్నారు.



# కొండగట్టు బయలుదేరిన స్వాములు

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో పేరూరు గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములు పవిత్రమైన అభయాంజనేయ స్వామి వారి మాలాధారణ స్వీకరించి 41 రోజు పూజ చేసుకొని ఈరోజు పేరూరు గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో దీక్ష విరమణ కార్యక్రమం నిర్వహించారు. పవిత్రమైన దీక్ష 41 పూర్తి చేసుకొని కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రానికి బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రవీంద్ర చారి, పీఠం గురుస్వామి ఆత్మకూరి ప్రవీణ్ కుమార్, స్వామి ఆలయ కమిటీ సభ్యులు రంజిత్ కుమార్, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దోపిడి పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుంది
- అర్హులకు 6 గ్యారంటీ పథకాలు అమలు
- ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**కరకగూడెం, విశాలభారతి :**



కరకగూడెం మండలంలోని కరకగూడెం గ్రామపంచాయతీలో ఎంపిడిఓ శంకర్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఊకే రామనాథం అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఐదు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ 22 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ప్రతి ఒక్క సమస్య తీర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత 10 సంవత్సరాల పాలకుల నిర్లక్ష్యాన్ని గురించి మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, దోపిడి పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని స్పష్టం చేశారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల వారిగా అధికారులతో ప్రజలను మమేకం చేస్తున్నారు అన్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, 6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుతో పాటు ప్రజలు తమకున్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని అధికారులు ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరిస్తారని అన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి టికెట్ వెంకన్నకు ఇవ్వాలి

**మండల పార్టీ ఉపాధ్యక్షుడు జటంగి గణేష్ యాదవ్**

నూతనకల్, విశాలభారతి: భువనగిరి పార్లమెంట్ టికెట్ ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్ కు ఇవ్వాలని నూతనకల్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రైతుబిడ్డ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల కాలంగా పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం అడ్డుపెట్టి నిరంతరం ప్రజాసమస్యల కొరకై, ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్ కు ఎంపీ టికెట్ ను కేటాయించాలని అన్నారు. నాయకులు గుండాల ముత్యాలు గుండాల ,దేవలింగం, మట్టిపల్లి లింగయ్య ,దండ సతీష్ , భూపతి వెంకన్న, బత్తిని మురళి, ఉప్పల వీరయ్య, పచ్చిపాల శ్రీశైలం, దండ లింగయ్య, జటంగి సంతోష్ ,పచ్చిపాల మహేష్ పాల్గొన్నారు.

# బీఎస్పీ కార్యకర్తకు ఆర్థిక సాయం



**గరిడేపల్లి, విశాలభారతి:** మండల కేంద్రంలోని కల్మల్ చెరువు గ్రామానికి చెందిన గజగంటి హుస్సేన్ (32) తన సొంత పని చేసుకుని తిరిగి తన స్వగృహానికి చేరుకుంటున్న మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న వాహనం హుస్సేన్ బండికి తగలడం వలన తన చేయి ఫ్రాక్చర్ మరియు గాయాలు తగిలినాయి. ఈ విషయం తెలిసిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబమైన హుస్సేన్ కు కావలసినటువంటి నిత్యవసర వస్తువులతో పాటు ,గృహ ఖర్చులు, హాస్పటల్ ఖర్చుల నిమిత్తము 15000 రూపాయలు ఆర్థికసాయం అందజేసారు. ప్రతి విషయంలో బిఎస్పి కార్యకర్తలు నాయకులు మీకు అందుబాటులో ఉంటారని తనకు ధైర్యాన్ని ఇచ్చారు .కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి, బివియాఫ్ కన్వీనర్ ప్రేమ్ కుమార్, గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు బొజ్జ పవన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# డేటా నమోదు సక్రమంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల డేటా నమోదు సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ లో చేపట్టిన డేటా నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు మున్సిపాలిటీల లో 100 టీమ్స్, అలానే నాలుగు నియోజక వర్గాలలో 389 టీమ్స్ లను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో ప్రజా పాలన ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ప్రత్యేక అధికారుల సమక్షంలో నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ద్వారా డేటా నమోదుకు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రోజు సాయంత్రం 5.00 వరకు నియోజక వారీగా 23 మండలాల్లో గల జి.పి.ల వార్డుల వారీగా తొలి రోజు 17661 అలాగే మున్సిపాలిటీలలోని వార్డుల వారీగా 5597 మొత్తం 23258 దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, మెప్మా పిడి రమేష్ నాయక్, ప్రత్యేక అధికారి జెడ్.పి. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మున్నూరుకాపులు రాజకీయంగా ఎదగాలి

**తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యేలిమినేటి రమేష్**

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రతి ఒక్క మున్నూరు కాపు కుటుంబం రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యేలిమినేటి రమేష్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ అర్ ఎన్ గార్డెన్ లో జరిగిన సూర్యాపేట జిల్లా మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. త్వరలో మున్నూరుకాపు భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా యూత్ అధ్యక్షులు నల్లగుంట్ల సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ యంపిపి రామసాని శ్రీనివాస్ నాయుడు,పట్టణ అధ్యక్షులు దేగల రమేష్, టి డబ్ల్యూ జె ఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బుక్క రాంబాబు, రామసాని రమేష్,దాసరి వెంకటేశ్వర్లు, యేలిమినేటి నవీన్,తోట శ్రవణ్ కుమార్,గట్టు అశోక్ కుమార్,కొండేటి సతీష్,తుడి మధు తదితరులు పాల్గొన్నారు.

# మంచి స్పందన లభిస్తుంది

**ఎమ్మెల్యే మందుల సామేలు**



**శాలిగౌరారం, విశాలభారతి:** మండలంలో ఊటుకూరు గ్రామాలలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాకాల సతీష్ నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమాలు ఎమ్మెల్యే మందుల సామేలు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజా పాలనలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటి విధానాన్ని మానుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే మందుల సామేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, ఎంపీడీవో లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ కప్పల శ్రీధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపీనాథ్, కుర్ర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జయమ్మకు సంతాపం



**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు జయమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సానుభూతి తెలియజేసిన వారిలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,కట్ట మల్లారెడ్డి, మహేశ్వరం చంద్రకళ వెంకన్న, కాప రవికుమార్, పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, భూరెడ్డి సంజీవరెడ్డి,సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య,బొడ్డుపల్లి అంజయ్య,బండపల్లి సాగర్, కేశవచారి, పలువురు నాయకులు ఉన్నారు



# ఇరుముడి కార్యక్రమంలో పారిజాత నరసింహ గౌడ్

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అయ్యప్ప మాలాదారులు మండలకాలం పూర్తిచేసి, శనివారం శబరిమలైకు ప్రయాణమయ్యారు. స్థానిక శ్రీ సీతారామచంద్రుల దేవాలయంలో పూజకార్యక్రమాలు నిర్వహించుకుని, స్వాములందరూ ఇరుముడి కట్టుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహగౌడ్ దంపతులు అయ్యప్ప స్వాములకు పూలమాలలు వేసి సన్మానించారు. శబరి యాత్ర విజయవంతం కావాలని అయ్యప్పను వేడుకున్నారు. గురుస్వామి రుద్రమకాచారి, వెల్ది రాఘవరెడ్డి,ఆరూరి భరత్, ఎల్లంల బసవయ్య, ఆరూరి శివకుమార్, పిట్టలశ్రీను, ముత్యం చారి, కిషన్,వెంకట్ రెడ్డి,వేషాల శివ, కన్నె స్వాములు,పత్తిశివ, దేవి రెడ్డి నవీన్, కర్ధురిరుషిధర్, తదితరులు శబరిమలై కి తరలివెళ్లారు.



# పూజలో పాల్గొన్న చావా

**పాలేరు, విశాలభారతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా..

ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, బైరు హరినాథ్ బాబు, సర్పంచ్ లు గోనె భుజంగ రెడ్డి, శివా రెడ్డి, కె.వి. చారి, మద్ది కిషోర్ రెడ్డి , అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్ర శేఖర్, సుదాగని ఉపేందర్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే 6పథకాల అమలుకు శ్రీకారం

- అర్హులైన ప్రతి ఇంటికి పథకాలు అందేలా చూస్తాం
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే 6పథకాల అమలుకు శ్రీకారం చుటిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందనగర్ డివిజన్ వార్డ్ కార్యాలయం,లింగంపల్లి డివిజన్ తారానగర్ లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పర్యటించి దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఇంటికి పథకాలు అందేలా చూస్తామన్నారు.ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి ,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులందరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు రఘునందన్ రెడ్డి,కృష్ణ ముదురాజ్,శేఖర్ ముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డి,విరేశం గౌడ్,అజిమ్ ఖాన్, లింగంపల్లి డివిజన్ అధ్యక్షులు జహంగీర్ ,చందనగర్ డివిజన్ అధ్యక్షులు అలీ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి గౌడ్,నాయకులు గౌస్,షఫీ,ప్రసాద్ ముదిరాజ్,అజిముద్దీన్,ప్రవీణ్ కుమార్,మిరాజ్,అజామ్,నర్సింగ్ రావు,నందు యాదవ్,పాషా,సాయి కిషోర్,రవి,రాంబాబు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గత పాలకుల శ్రీరంగనీతులు ఇక ప్రజలు నమ్మరు

- తెలంగాణలో భావితరాలకు భవిష్యత్తు లేకుండా చేశారు.
- అర్హులకే సంక్షేమపథకాలు ఇచ్చామని చెప్పే ధైర్యం వుందా.?
- కాంగ్రెస్ అందరిపార్టీ కొందరికే పరిమితం కాదు.
- ప్రజాపాలన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.






**షాద్ నగర్,విశాలభారతి:** గత రెండు పర్యాయాలు ప్రజలు అధికారం ఇస్తే, ప్రజా సంక్షేమం పట్టని గత పాలకులు తెలంగాణను అది చేసాం ఇది చేసాం అని శ్రీ రంగనీతులు చెప్తే ఇక ప్రజలు నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో తమ అనాలోచిత నిర్ణయాలతో భావితరాలకు భవిష్యత్తు లేకుండా చేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పాపిరెడ్డిగూడ గ్రామంలో ప్రజాపాలన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను చూసి చలించి సోనియమ్మ తెలంగాణ ఇస్తే ఇచ్చిన తెలంగాణలో గత 10సంవత్సరాలు అధికారంలో వున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని సమస్యల సుడిగుండంలో ముంచిందని,కొందరికే పరిమితమై తమపాలన సాగించిందన్నారు.అర్హులైన వారికే సంక్షేమ పథకాలు ఇచ్చామని చెప్పే ధైర్యం గత పాలకులకు వుందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అందరి పార్టీ అని కొందరికే పరిమితమై పని చేయదన్నారు. నిజమైన అర్హులెవ్వడూ నష్టపోవద్దన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రజల వద్దకే ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చిందని, అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తీరుతామని,సంక్షేమ పథకాల కోసం ఎవరికి మస్కా కొట్టాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు.పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో కుళ్ళు కుతంత్రాలు లేని కొత్త సమాజాన్ని నిర్మిద్దామని ఆయన అన్నారు.అనంతరం వేములనర్వ నంబయ్య గుట్టపై వెలసిన వేణుగోపాల్ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,ఆర్డీఓ వెంకటమాధవరావ్,ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి, తహసీల్దార్ ఆజంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ లు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మంజులమల్లేష్,ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,నాయకులు జగదీశ్వర్, కర్ణాకర్ రెడ్డి,పల్లె ఆనంద్ కుమార్,సురేష్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,రూప్లా నాయక్,రవీందర్ గౌడ్,భాస్కర్ గౌడ్, రమేష్,హన్మంత్ రెడ్డి ,కోడూరు రాములు,యారం భాస్కర్ రెడ్డి, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌కు శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు మారబోయిన బిక్షపతి యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని అనుషా మహేష్ యాదవ్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బిజెపి కన్వీనర్ రాఘవేంద్రరావు,బిజెపి నాయకులు అజిత్,రవి ముదిరాజ్,శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ సలీం,అశోక్ నాయి,రాజ్ కుమార్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం

- దమ్ముంటే రాజీనామా చేయాలని మాజీ మంత్రికి ఎమ్మెల్యే వేముల సవాల్
- బిఆర్ఎస్ నేతలు అసహనంతో ఆరోపణలు చేస్తున్నారు
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పై ఫైర్ అయిన ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్, విశాలభారతి:** ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేసే నైతిక హక్కు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి లేదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ లోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రాష్ట ప్రజల దీవెనలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు గడిచింది. నెల రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, ప్రభుత్వం పైన బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి లు అసహనంతో అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తొమ్మిది సంవత్సరాలు అవకాశం ఇచ్చినా ఏ ఒక్కరికి డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేసారు.
నల్లగొండ జిల్లా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువ నిర్మాణం కోసం బినామీలకు కాంట్రాక్టు ఇప్పించుకొని ఈ ప్రాంత ప్రజలకు నీళ్లు ఇవ్వకుండా మోసం చేసాడని, నక్కలగండి ఉదయ సముద్రం ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని జిల్లా మంత్రి అని చెప్పుకొని అడ్డగోలుగా దోచుకున్ చరిత్ర మాజీ మంత్రి జగదీష్ రెడ్డిదని,గత ప్రభుత్వంలో నువ్వు చేపట్టిన శాఖ పై అసెంబ్లీ సాక్షిగా జుడీష్యరీ ఎంక్వయిరీ వేయమని నువ్వే కోరుకున్నవు, నీ కోరిక మేరకు ప్రభుత్వం జుడీష్యరీ ఎంక్వయిరీ వేపిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎంక్వయిరీ లో నువ్వు దోషిగా నిర్ధారణ అవుతావు కాబట్టే ప్రభుత్వం పైన అనేక అసత్య ఆరోపణలు చేస్తున్నావని గతంలో నువ్వు మంత్రి గా ఉన్నప్పుడు ఎన్ని హామీలు ఇచ్చావో ప్రతి ఉపన్యాసం ఆధారాలతో నేను వస్తా ఇద్దరం రాజీనామా చేసి పోటీ చేద్దాం నాకు వచ్చిన మెజార్టీలో ఒక్క ఓటు తక్కువ వచ్చిన రాజకీయాలనుంచి తప్పుకుంటా నువ్వు కూడా అలానే చెయాలని దమ్ముంటే రాజీనామా చెయ్ అంటూ సవాల్ విసిరారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, కౌన్సిలర్లు గాజుల సుకన్య, పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి, చేగ్గోని రజిత శ్రీనివాస్, కొర్లపాడు ఎంపిటిసి ఎడ్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, నాయకులు బాలగోని కొండయ్య, యాస కరుణాకర్ రెడ్డి, కొండ వెంకన్న, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# టీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల వనభోజన మహోత్సవం

**హాజరైన టిఎస్ ఆర్టిసి ఎండి విసి సజ్జనార్**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ బస్ డిపో 2లో వనభోజనాల కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శంకర్రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరై మాట్లాడారు.ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పుడూ వారి విధి నిర్వహణలో భాగంగా తీరిక లేకుండా కష్టపడుతున్నారన్నారు.
కొంత ఉపశమనం కలిగించాలనే ఆలోచనలతో రెండు విడతలుగా వనభోజనాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో భాగంగా డిపోలో ఉద్యోగులు అందరూ ఆటపాటలతో చాలా సరదాగా గడిపారన్నారు.టీఎస్ఆర్టీసీ లో వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులు అందరూ స్నేహపూర్వక వాతావరణంలో కలిసి వనభోజనాలు చేసుకోవడం మంచి పరిణామమన్నారు.టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి అనే పథకం అద్భుతంగా అమలవుతుందన్నారు. మహిళలు ఆర్టీసీ లో ప్రయాణం చేసేటప్పుడు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకొని సిబ్బందికి సహకరించాలన్నారు. అనంతరం ఉద్యోగంలో ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ వేణుగోపాల్, మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




# విజయవంతంగా ముగిసిన ప్రజా పాలనకార్యక్రమం

- ప్రజా సంక్షేమమేకాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం.
- కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తుంగతుర్తి రవి

**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రజాపాలన కార్యక్రమం చివరి రోజు వివిధ డివిజన్లలో సందర్శించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుందని,అభయ హస్తం ఆరు గారంటీ పథకాలైన మహాలక్ష్మి,గృహజ్యోతి,రైతు భరోసా, యువ వికాసం,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు100 రోజుల లోపు అమలు చేసి తీరుతుందని అన్నారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో అన్ని డివిజన్లలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారని,త్వరలో అర్హులందరికీ పథకాలు అమలవుతాయని అన్నారు.*ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎనిమిది రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ అధికారులకు పోలీస్ సిబ్బందికి తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# అవిశ్వాసాలు సరికాదు

**తుర్కయంజాల్, విశాలభారతి:** కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయాన్ని ధిక్కరిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారని తుర్కయంజాల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్ అన్నారు. తొర్రూరులోని క్యాంపు ఆఫీసులో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని హరితాధన్‌రాజ్‌గౌడ్ కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆదిభట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలంటే పీసీసీ, డీసీసీ అధ్యక్షుల అనుమతి, ఆదేశాలు తప్పనిసరని, అధిష్ఠానం ఆదేశాలను ధిక్కరిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తీసుకునేలా పీసీసీ ఆదేశాలిచ్చిందన్నారు. అధిష్ఠానం ఆదేశాలను ధిక్కరిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించదన్నారు. కొంతమంది కౌన్సిలర్లు కుమ్మక్కై అధిష్ఠానాన్ని ధిక్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుండటం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు కొందరు కాంగ్రెస్‌ను బద్నాం చేసి, నష్ట పరచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో శేఖర్ మామ, నరసింహారెడ్డి, శ్రీనివాస్ నేత, గోపాల్ రెడ్డి, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు




# దుఃఖాన్ని మ్రింగి ఒక్కసారి నవ్వు గ్రంధాన్ని ఆవిష్కరించిన డా. ఎన్ గోపి.

**సికింద్రాబాద్, విశాలభారతి:**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో శనివారం తెలంగాణ బంజారా సాహిత్య అకాడమీ మరియు తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో దుఃఖాన్ని మ్రింగి ఒక్కసారి నవ్వు గ్రంథావిష్కరణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్ గోపి పాల్గొని గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ గ్రంథాన్ని కన్నడంలో ఆచార్య సన్నరామ చౌహాన్ రాయగ దాన్ని తెలుగులో డాక్టర్ అంజన్నప్ప అనువదించారు. గ్రంధావిష్కర్త కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ మాజీ వీసీ మాట్లాడుతూ భారతదేశంలో భార్యాభర్తల బంధం గొప్పదని జీవిత చరమాంకంలో భార్యను కలిగి ఉండడం గొప్ప వరమని కోల్పోవడం భరించలేని వేదన అని తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింతా గణేష్ మాట్లాడుతూ. కన్నడ నుంచి తెలుగులోకి అనువదించబడిన ఆత్మకథ గ్రంథావిష్కరణ ఆర్ట్స్ కళాశాలలో జరగడం గొప్ప విశేషం అన్నారు. ఓయూ తెలుగు శాఖా మాజీ హెడ్ ప్రో. సూర్యాధనుంజయ్ మాట్లాడుతూ. ఈ గ్రంథ రచయిత సన్న రామదాస జీవితంలో ఎంతో వేదన, దుఃఖం ఉన్నదన్నారు. అనువాదకులు రామదాసు రచన శైలి తెలుగువారికి చక్కగా అర్థమయ్యేలా ఉన్నదన్నారు. బంజారా సాహిత్య అకాడమీ మరియు తెలంగాణ ట్రైబల్ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ డా. ఎం ధనుంజయ్ నాయక్ మాట్లాడుతూ కన్నడ నుంచి తెలుగులో అనువాదం కాబడిన ఈ ఆత్మకథ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ఇటువంటి అనువాదాలు మరెన్నో రావాలని అప్పుడు మాత్రమే భాషల మధ్య అంతరాలు తగ్గుతాయని వారు కాంక్షించారు. ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కాశీం మాట్లాడుతూ. ఈ గ్రంథం స్మృతి కథను తలపిస్తుందని ఇందులో సన్న రామదాసుకు వారి భార్యపై గల అనుబంధం వ్యక్తమౌతుందని అన్నారు. ఓయూ కన్నడ శాఖ అధ్యక్షులు ఆచార్య లింగప్ప గోనాల్ స్పందిస్తూ తెలుగు కన్నడం అవినాభావ సంబంధం కలిగి ఉన్నాయని అటువంటి భాషల సమహారంగా వెలువడుతున్న ఈ గ్రంథావిష్కరణ ఎంతో ఆనందం కలిగించిందన్నారు. గ్రంధానువాదకుడు డా. అంజన్నప్ప మాట్లాడుతూ తెలుగు అనువాదంలో తెలంగాణ భాష పదాలను రచనలో సందర్భానుసారం ప్రయోగించాల్సి వచ్చింది అన్నారు. గ్రంథ సమీక్షకులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ యడవల్లి సైదులు గ్రంధాన్ని సమీక్షిస్తూ గ్రంథంలో రచయిత వ్యక్తపరిచిన దుఃఖాన్ని హృదయగోషని ఆవిష్కరించారు. గ్రంథ మూల రచయిత ఆచార్య సన్న రామచహన్ సభనుద్దేశించి మాట్లాడుతూ వక్తలందరి పలుకులతో తన హృదయం బరువెక్కిందని ఉస్మానియాలో ఈ పుస్తక ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తుమకూరు విశ్వవిద్యాలయం ఆచార్య అణ్ణమ్మ పాల్గొని తన స్పందనను తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకులు నిజాం కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్ మరియు ఉస్మానియా తెలుగు శాఖ ఆచార్యులు పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జె.లక్ష్మీ చరణ్ కు న్యాయశాస్త్రంలో డాక్టరేట్

**పలువురు శుభాకాంక్షలు**



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల నుండి పరిశోధక విద్యార్థిని జె.లక్ష్మీ చరణ్ కు ప్రో.సీతా మాణిక్యం పర్యవేక్షణలో (గైడ్ షిప్ ),లో " ఎ స్టడీ ఆన్ ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రెఫ్ లాస్ ఇన్ ఇండియా విత్ రిఫరేన్స్ టు మెడికల్ అండ్ ఫోరెన్సిక్ టు మెడికల్ అండ్ ఫోరెన్సిక్ ఎస్పెక్ట్స్ ఇష్యుస్ అండ్ ఛాలెంజెస్ " అనే అంశంపై తన పరిశోధన గ్రంథన్ని పూర్తి చేసి సమర్పించారు. దీనితో లక్ష్మీ చరణ్ కు ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఇన్చార్జి వీసీ ఆచార్య కె.సమత నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను లక్ష్మీచరణ్ స్వీక రించారు. తన పరిశోధనలో భాగంగా జె.లక్ష్మీ చరణ్ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన 100 లైంగిక దాడులకు సంబంధించిన కేసులను అధ్యయనం చేశారు. ప్రాథమిక దశలో సాక్ష్యాలను సేకరించడం, వైద్యుల నివేదికలు, ఫోరెన్సిక్ నిపుణుల నివేదికలు తీర్పులను ప్రభావితం చేసిన విధానాలను ఆమె అధ్యయనం చేశారు. రేప్ చేసిన వారికి శిక్షలు పడటానికి వైద్యుల నివేదికలు, ఫోరెన్సిక్ రిపోర్టులు ఎంత ప్రభావవంతంగా పని చేస్తాయి, వైద్యులు నివేదికలు ఇచ్చే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అనే అంశాలను తన పరిశోధనలో వివరించారు. ఆమెకు విభాగం ప్రొపెసర్స్, సహ విద్యార్థులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజాపాలనకు దరఖాస్తు చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల, విశాలభారతి:** ప్రజా పాలన అభయ హస్తం పథకాలకు అర్హులైన వారు చేసుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామంలో "ప్రజా పాలన" లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట రెడ్డి పాల్గొనీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ దశరథ నాయక్,సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,ఎంపీఓ పద్మ, సీనియర్ అసిస్టెంట్ రేణుక,ఉప సర్పంచ్ బాతరాజు రవీందర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య,వార్డ్ మెంబర్లు ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు






# ప్రభుత్వ భూముల అక్రమాల పై సీఎం దృష్టికి తీసుకు వెళ్తాం

- బండి రమేష్
- నిద్రమత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు, పట్టించుకోవడం లేదు

**విశాలభారతి,కూకట్ పల్లి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం కూకట్పల్లి నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు అందించే విధంగా కృషి చేస్తానని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శనివారం కూకట్పల్లి నియోజకవర్గంలోని ఇందిరానగర్ బాలాజీ నగర్ కెపిహెచ్బి ఫోర్త్ ఫేస్ రమ్య గ్రౌండ్ మూసాపేట్ లలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సెంటర్లలో పాల్గొని అధికారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ప్రజా పాలనలో కూకట్పల్లి నియోజకవర్గంలో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటి లో ఇల్లు లేని నిరుపేదలు రేషన్ కార్డులు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని బండి రమేష్ వెల్లడించారు బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిట్ చాట్ లో భాగంగా విలేకరులతో మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లో విద్య వైద్య ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సాధించానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వెల్లడించారు కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు అక్రమాలకు చాలా గురయ్యాయని వాటిని సైతం ముఖ్యమంత్రితో చర్చించి అక్రమ దారులపై చర్యలు తీసుకునే విధంగా పనిచేస్తామన్నారు ప్రధానంగా మూసాపేట్ వై జంక్షన్ బోయిన్పల్లి వై జంక్షన్ ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని నియంత్రణ కోసం ఫ్లైఓవర్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు కూకట్పల్లి ప్రజల కోసం వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు ప్రధానంగా బాలానగర్లో ఇంటర్ డిగ్రీ కాలేజీలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఈ కాలేజీలు వచ్చే విధంగా చూస్తానన్నారు ప్రజలకు మరింత వైద్యం అందించే విధంగా బస్తీ దవకణాల అభివృద్ధి కోసం వైద్య శాఖ మంత్రి దామోదర రాజీనామాతో చర్చించి వైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు చెరువులు నాళాలు పూర్తిగా కబ్జాలకు గురయ్యాయని వాటి వివరాలు తీసుకుపోయి ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్ర అవస్థలో ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్నామన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని మండిపడ్డారు విపరీతమైన అక్రమాలు జరుగుతుంటే వాటిపైన చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు టిఆర్ఎస్ పనులను పని చేస్తున్నారా లేక కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్నారో అధికారం తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన పాలన అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేరి సతీష్ రెడ్డి ,కోప్పి శెట్టి దినేష్, సునీల్ యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేణు, సంతోష్, స్వరూప, వి రాజేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ , నయీమ్, జి సతీష్ రెడ్డి, కర్రమ్మ, మారుతి ,తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల,విశాలభారతి:** చిట్యాల మండలం నేరడ గ్రామం చెందిన ఆమనగంటి శేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో స్నేహితులు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒక్కరికి శేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు నరేష్, స్వామి, ఐతరాజు రాజు, వెంకన్న, వడ్డగాని మహేష్,దేవ,రాపోలు గణేష్,కడారి నాగరాజు,రేవెల్లి లింగస్వామి,బొంగు స్వామి పెండోట సురేష్,వడ్డేపల్లి శ్రీకాంత్,రాపోల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ముషీరాబాద్,విశాలభారతి:** ప్రభుత్వం ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా పంటల విధానాన్ని చేపట్టి పండించిన ఉత్పత్తులను రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకు విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బి కృపాకర్ రెడ్డి, అధ్యక్షులు డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి కృపాకర్ రెడ్డి లు శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వ్యవసాయ అధికారుల సంఘం నూతన కమిటీ ని పరిచయం చేసుకున్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు చేయాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రూపొందించిన ప్రణాళికలు వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహాలు సూచనలను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి వ్యవసాయ విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతులను చైతన్యపరచాలని రైతులకు సూచించాలని మంత్రి తెలిపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వి చంద్రమోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టెండర్లపై సిబిఐ విచారణ చేపట్టాలి

- మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు
- కంగాల రమణ కుమారి



**భద్రాచలం, విశాలభారతి:** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో మద్యం టెండర్లు పిసా చట్టం ప్రకారం ఆదివాసీలు మద్యం టెండర్లు పాడుతున్నారని దాని వెనుక బడా పెట్టుబడిదారులు ఆ టెండర్లను చేచిక్కించుకొని. యదేచుగా మద్యం వ్యాపారాలను చేస్తున్నారని మహాజన సమితి రాష్ట్ర ఆదివాసి మహిళ ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ మద్యం టెండర్ల విషయంలో అగ్రవర్ణాల పెత్తందారి వర్గాలు పెట్టుబడులు పెట్టి ఆదివాసుల పేరు మీద మద్యం టెండర్లు పాడుకొని మద్యం వ్యాపారాన్ని ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో యదేచిగా వ్యాపారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆదివాసీల పేరు మీద మద్యం టెండర్లు పాడుకొని అగ్రవర్ణ ఆధిపత్య కులాలు యదేచ్ఛగా మద్యం వ్యాపారం కొనసాగిస్తూ ఉన్నారని కోట్లకు పడగెత్తుతున్నారని , అసలు వ్యాపారం చేయాల్సిన ఆదివాసీలు అట్టడుగున ఉన్నారని చట్టాన్ని ఉల్లంఘించి విచ్చలవిడిగా మద్యం వ్యాపారం చేస్తూ పెద్ద మనుషుల్లా చలామనీ అవుతున్న మద్యం బడా వ్యాపారస్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వారి వలన ఏజెన్సీ చట్టాలు ఉల్లంగించబడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. మంత్రి సీతక్క కు కూడా ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తున్న వారి పైన ఫిర్యాదు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.



# జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, విశాలభారతి : ప్రింట్ అండ్ ఎలక్టనిక్ మీడియా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసి యేషన్ పినపాక యూని యన్ అధ్యక్షుడిగా బోగా ఓదేల్ , కార్యదర్శిగా కనుకు రమేష్ ఎన్నిక య్యారు. శనివారం పట్టణం లోని రాజీవ్ గాంధీ నగర్ లో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షుడిగా గుండు మూర్తి, గౌరవ సలహాదారునిగా బత్తుల వీరభ ద్రం, ఉపాధ్యక్షులుగా గుమాసు శంకర్, కోశాధికారిగా ముద్దంగుల రవీందర్,సహాయ కార్యదర్శి వాసు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తటిపర్తి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మారాసు సుధీర్, లీగల్ అడ్వైజర్ పి. సూర్యం, సభ్యులుగా తూనాటి నరసింహారావు, నైనరాపు నాగేశ్వర రావు,డి వెంకట్ రెడ్డి,శంకర్, భోగా గోపి,లక్ష్మణ్, సి హెచ్ కృష్ణ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు భోగా ఓదేల్,కనుకు రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితోbపాటుపడతామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇంటి స్థలాల సాధన కోసం యూనియన్ పనిచేస్తుందన్నారు. సోషల్ మీడియా ఫేక్ న్యూస్ లతో దూసుకుపోతున్న తరుణంలో, ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత ప్రతి జర్నలిస్టుపై ఉందని గుర్తు చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎరుకల ఎంపవర్మెంట్ స్కీమును ఓపెన్ చేయాలి

**తెలంగాణ గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ నరసింహా రెడ్డిని కలిసి కోరిన తెలంగాణ ఎరుకల సంఘం.**

**ముషీరాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 139 పందుల సొసైటీలకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీమును ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి వెబ్సైట్ ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ ఎరుకల సంఘం కోరింది. పందులను పెంచుకోవడానికి సొసైటీలకు భూములు కేటాయించాలని పేర్కొంది. ఈ మేరకు శనివారం సంఘం అధ్యక్ష కార్యదర్శులు రూప్ సింగ్, లోకిని రాజు, వనం రమేష్ తదితరులు మాసబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ భవన్లో తెలంగాణ గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ నరసింహా రెడ్డిని కలిచారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 139 పందుల సొసైటీలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తరతరాల నుండి పందులపై ఆధారపడి జీవిస్తున్న 50వేల ఎరుకల కుటుంబాలు అభివృద్ధి కోసం శాస్త్రీయ పద్ధతిలో పందులను పెంచుకోవడానికి గత ప్రభుత్వం ఎరుకల సాధికారిక పథకాన్ని ప్రవేశపెట్టి 60 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అయితే పందుల సొసైటీలకు ఈ స్కీము వినియోగించుకోనుటకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడానికి వెంటనే వెబ్సైట్ ఓపెన్ చేయాలని కోరారు. అలానే ఆదివాసి ఎరుకల సమస్యలు ఎస్టీ కార్పొరేషన్ లో మంజూరైన లోన్స్ యూనిట్లకు నిధులు విడుదల చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఆదివాసి గిరిజన విద్యార్థుల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ బడ్జెట్ కేటాయించి ఎరుకల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రతినిధులు రాస్తాపురం సత్యనారాయణ, బిజిలి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# అగ్రోస్ రైతు సేవా కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**కొందుర్గు,విశాలభారతి:** కొందుర్గు మండల కేంద్రము లోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం 2024 నూతన క్యాలండర్ ను స్థానిక వ్యవసాయాధికారి మధుసూదన్ మరియు రైతు సోదరులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు అగ్రోస్ అందించే సేవలు సద్వినియోగించుకొని అధిక దిగుబడి సాధించాలని అన్నారు. అదే విధంగా ఆగ్రోస్ యజమాని శంకర్ గౌడ్ మాట్లాడుతూ... గత కొన్ని సంత్సరాలుగా రైతులందరికీ నాణ్యమైన ఎరువులు మరియు విత్తనాలు ,క్రిమి సంహారక మందులు సరసమైన ధరలకు సరైన సూచనలతో అందిస్తున్నామని అంతే కాకుండా సబ్సిడీ పై అన్ని రకాల వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నమని అందుకు అన్నీ విధాలుగా సహకారాలు అందిస్తున్న రైతు సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి దశరథం, గోపాల్, ప్రవీణ్, శేఖర్ ఇతర రైతు సోదరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి యువతి ఆత్మహత్య

**మరిపెడ, విశాలభారతి:** బనోతు చామంతి (18) సంవత్సరాలు వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో మూల మర్రి తండాలో చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి శ్రీను ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం, మూలమర్రి తండకు చెందిన బానోతు శ్రీను ,చిలకమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ప్రథమ కూతురికి వివాహం అయింది. అనారోగ్యంతో గత మూడు సంవత్సరాల క్రితం చిలుకమ్మ మృతి చెందింది. రెండో కుమార్తె వల్య తండకు చెందిన వాసు అనే యువకుడితో ప్రేమించిది. గత 20 నెలల క్రితం చామంతి వాసు కు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో చామంతి పురుగుల మందు తాగింది ఖమ్మం లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది . చామంతి చికిత్సకు సుమారు 3 లక్షల రూపాయలు ఖర్చయినాయి. ఆ తర్వాత పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి వాసుకు 4 లక్షల జరిమానా విధించారు. అయితే ఈమధ్య కాలంలోనే చామంతి వాసులు కలవడం జరిగింది. ఈ నేపథ్యంలో చామంతి వాసును పెళ్లి చేసుకోమని అంటే వాసు తాను ఇచ్చిన 4 లక్షలు తీసుకొస్తేనే పెళ్లి చేసుకుంటాను. అని అంటున్నాడని వాళ్లు తెలిపారు. చామంతి తండ్రి శీనుకు కేవలం 15 గుంటలు వ్యవసాయ భూమి మాత్రమే ఉన్నది. ఈ క్రమంలో ఈ నెల రెండవ తేదీన మండలంలోని ఓ థియేటర్లో సినిమా చూసి తానంచర్లకు వెళ్లి వాసు కు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటాననిచెప్పి మూలమర్రి తండా శివారు రైతు వేదిక వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది . కాగా వ్యవసాయ పొలంలో ఉన్న గిరిజనులు బావి వద్దకు వెళ్లగా శవం పైకి తేలుతూ కనిపించింది. వాళ్లు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి వెళ్లారు తండ్రి బనోతు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తహర్ బాబా తెలిపారు.

# ఆశతో ఎదురుచూస్తున్న బాధిత ఉపాధ్యాయులు

**హైదరాబాద్,విశాలభారతి:** స్థానికత కోసం జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయులు గత కొంతకాలంగా రోడ్ ఎక్కారు. న్యాయం చేయాలంటూ ధర్నాలు నిరసనలు ర్యాలీలు చేస్తూ తమ బాధను తెలియజేశారు. జీవో 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను తిరిగి వారికి స్థానిక జిల్లాలకు కేటాయించాలని బాధిత ఉపాధ్యాయులు గత ప్రభుత్వంలో మంత్రులు అధికారులను కలిశారు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వీరికి మద్దతు తెలిపి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచింది. సమస్య పరిష్కారం కాకపోవడం రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని పేర్కొంది. అయితే బాధిత ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, విజయకుమార్ ,దత్తాద్రి, వినోద, జెస్సి రాణి, చాముండేశ్వరి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని మాట్లాడడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన నమ్మకం ఉందని మా సమస్య అతి త్వరలో పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# నివాళులర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు

**చిట్యాల, విశాలభారతి:** పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జిట్టా చిన్నస్వామి తల్లి జిట్టా నరసమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులు చిన్న స్వామి బిక్షం లను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జంపాల వెంకన్న, రావుల దామోదర్ రెడ్డి, ఎస్.కె అన్వర్ తదితరులున్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు**

**పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



**సూర్యాపేట, విశాలభారతి:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్ లో భాగంగా శనివారం ఫైనల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక వ్యాయమంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన వారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గెలవాలనే తపన, పట్టుదల ఉండాలని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ వనం సత్యేందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సొసైటీ పరిధిలో ఉన్న కళాశాలల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. అందులో బాగా ఈ ఏడాది సూర్యాపేట ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. 20 కళాశాలల విద్యార్థులు ఈ క్రీడాపోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొనడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాట్ మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎగ్జిబిషన్ సొసైటీ పరిధిలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ పి.హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ చంద్రజీత్ సింగ్, అడ్వయిజర్ మంజిత్ రెడ్డి, కన్వీనర్ ఎం.రాజశేఖర్, జాయింట్ గవర్నర్లు శ్రీనివాస్ రెడ్డి, ఆదిత్యరెడ్డి, కళాశాల సెక్రటరీ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ ఎం.రాజు, డైరెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

**క్యాంప్ ఆఫీస్ లో నిరంతరం అందుబాటులో ఉంటా**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, విశాలభారతి:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పార్టీ లీడర్లు, అభిమానులతో కలిసి సర్వమత ప్రార్థనలు, పూజలు చేసి ఎమ్మెల్యే ఆఫీస్ లోకి కుటుంబ సమేతంగా ప్రవేశించారు. ఆఫీస్ కు భారీగా చేరుకున్న పార్టీ లీడర్లు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇక్కడ ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి నిరంతరం అందుబాటులో ఉంటానని, తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజలు నేరుగా రావచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, జిల్లా నాయకులు తమ్మడబోయిన అర్జున్, నూకల వేణుగోపాల్ రెడ్డి, బాలు, గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, సిద్ధూ నాయక్, జానిపాష, రామకృష్ణ, బెజ్జం సాయి,మధు సూధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులున్నారు.




# ప్రజా పాలన ప్రజల పాలన

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం దరఖాస్తుదారుల నుండి స్వయంగా ఎమ్మెల్యే దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించారు. ఈ ఆరు గ్యారెంటీలు స్వయంగా సోనియా గాంధీ ఇచ్చిన గ్యారంటీలు దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ధర్పల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఏ పార్టీ కార్యకర్తలైన సంబంధం లేకుండా అందరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక రెడ్డి,తాసిల్దార్ మాలతి, ఎంపీడీవో లక్ష్మణ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, ఏవో ప్రవీణ్ కుమార్, ఎంపిఓ రాజేష్, సర్పంచ్ లు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో గల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె స్వాతంత్ర సమరయోధురాలని ఆమె చేసిన త్యాగాన్ని, గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ , సర్పంచ్ లు ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్, భగవంత్ రెడ్డి, ఉమ్మడి గోపి, నాయకులు గాదారి మనోహర్ రెడ్డి,మిట్టపల్లి గంగారెడ్డి, పుప్పల సుభాష్, బోక్కల బాలయ్య,రాకేష్, విజయ్, వినయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీరాముడి అక్షింతల వితరణ

**కల్వకుర్తి, విశాల భారతి:** జనవరి 22న జరగబోయే అయోధ్య శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన బీచని స్వప్న ఆధ్వర్యంలో అక్షింతలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. హిందువుల 500 సంవత్సరాల కల నెరవేరబోతున్న సందర్భంగా దేశం మొత్తం హిందువులు పండుగ వాతావరణం నెలకొందని వారు అన్నారు. శ్రీరాముని భజన కీర్తనలతో ఇంటింటికి పంచుతూ ప్రతిష్ట జరిగే రోజు హిందువులంతా ఇంట్లో పూజా కార్యక్రమాలతో పాటు భక్తి కీర్తనలు ఆలకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కె. జ్యోతి, సుంకరి లక్ష్మి, వెంకటమ్మ రమ శ్వేత రెడ్డి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలువకు సాగునీరు విడుదల



**బాల్కొండ, విశాల భారతి:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి ఇందిరమ్మ వరద కాలువకు నీటిని విడుదల చేశారు. యాసంగి పంటకు 2వేల క్యూసెక్కుల సాగు నీరు ఇందిరమ్మ వరద కాలువ ద్వారా నీటిపారుదల శాఖ అధికారులు శనివారం సాయంత్రం విడుదల చేశారు. మత్స్యకారులు ,పశువుల కాపర్లు, రైతులు,ప్రజలు ఇందిరమ్మ వరద కాలువ పరిధిలో జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**నూతన తహసిల్దార్ ప్రవీణ్ కుమార్**

**భీమదేవరపల్లి, విశాల భారతి:** భీమదేవరపల్లి నూతన తహసీల్దారుగా రోకుల ప్రవీణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా కొత్తకొండ వీరభద్ర స్వామినీ దర్శించుకొని పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన వెంకట భాస్కర్ పరకాలకు బదిలీ పై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ నరసింహ అందజేసి స్వాగతం పలికారు. ఇందులో సీనియర్ అసిస్టెంట్ చమ్మన్ నాయక్, ఏ ఆర్ ఐ రాజు,ఎన్. రాజు, ఏఎస్ఓ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం మండల రేషన్ డీలర్లు చాంద్ పాషా, మార్పాటి మహేందర్ రెడ్డి, సతీష్, జైపాల్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

**షాబాద్, విశాల భారతి:** షాబాద్ మండలం బొబ్బిలి గ్రామంలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శనివారం అయ్యప్పస్వామిలు మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమం ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో కొనసాగింది. అనంతరం అయ్యప్ప స్వాములు ఇరుడులు కట్టుకుని శబరిమలకు వెళ్లారు. మహాపడిపూజలో అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండు ఆర్పన సుధాకర్రెడ్డి, ఎంపీటీసీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారి పూజ కోసం మండపాన్ని 18మెట్లతో పూలు, దీపాలతో అందంగా అలంకరించారు. స్వామివారికి పుష్పాభిషేకం, భాస్మాభిషేకం, నెయ్యాకేకం, చందనాబిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు తదితరులున్నారు.



# పార్టీ కార్యకర్తను పరామర్శించిన సునీల్ కుమార్

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బబ్లూ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలిసి శనివారం కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీరాముని అంక్షింతల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి:** అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభం ఉన్నందున ఈ అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తోట ఈశ్వర్ తెలిపారు. హిందువుల ఐదు వందల ఏండ్ల కల సాకరం కాబోతున్న మధుర ఘట్టం హిందువులకు గర్వకారణం అన్నారు. మందిరం ప్రారంభం రోజు పంపిణీ చేసిన అక్షింతలు నెత్తిన చల్లుకుని ఇంట్లో ఐదు జ్యోతులను వెలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా శనివారం హనుమాన్ మందిరాల్లో పూజలు చేశారు.

# ఇంటింటికీ రాములోరి అక్షింతలు



**షాబాద్, విశాలా భారతి:** శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్రామ్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆనంతరం హనుమాన్ దేవాలయం నుంచి భక్తజనులు ఊరేగింపుగా అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు శ్రీరాముడు ధర్మపోరాటం చేసి విజయం సాధించారని, ఈనాటి ధర్మపోరాట ఫలితమే శ్రీరామ మందిరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల్రెడ్డి, దయానంద్ గౌడ్, కిషనానాయక్, భుజంగారెడ్డి, రాజు, గ్రామస్తులు తదితరులున్నారు.



# శ్రీ మేధా హైస్కూల్లో గ్రీన్ డే సంబరాలు

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో శ్రీ మేధా హైస్కూల్లో గ్రీన్ డే సందర్భంగా గ్రీన్ డే సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మదన్ సురేష్ మాట్లాడుతూ.. గ్రీన్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రీన్ కలర్ డ్రెస్సులు ధరించి రావడం జరిగిందని.. అలాగే ప్రతి తరగతి గదిలో విద్యార్థులచే గ్రీన్ కలర్ వెజిటేబుల్స్, ఆకుపచ్చ రంగు బొమ్మలను గీయించి ప్రదర్శించడం ఆకుపచ్చ రంగు విశిష్టతలు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమేద కరస్పండెంట్ మదన్ సురేష్, ప్రిన్సిపాల్ జయరెడ్డి , ఉపాధ్యాయులు అరవింద్, రమాదేవి,అశ్విని, శృతి,సోనీ, స్రవంతి, కృషిత, అనీషా, రాసగ్న, మాధవి, మయూరి, రిషిక, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఆసం అఖిల్ నియామకం



**బెల్లంపల్లి, విశాల భారతి:** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, తెలంగాణ ఇన్చార్జి సురభి రమేష్ బాబు, మంచిర్యాల జిల్లా యువజన అధ్యక్షులు తాళ్ల సంపత్ రెడ్డి, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమడుగుల మహేందర్, ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్, బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా ఈ నియామక పత్రాలను అందజేశారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి బెల్లంపల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆసం అఖిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.



# అర్హులందరికి సంక్షేమ పథకాలు

**షాబాద్ ఎంపీడీఓ అనురాద**

**షాబాద్, విశాల భారతి:** అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని షాబాద్ ఎంపీడీఓ అనురాధ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో మొత్తం 15991 దరఖాస్తులు వచ్చిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసేందుకు కృషి చేస్తామన్నారు. చివరి రోజున కావడంతో ఆన్లైన్ కొంత ఇబ్బంది పేటిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్యులు తదితరులున్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సంకెపల్లిగూడ సర్పంచ్ కుమ్మరి దర్శన్**



**షాబాద్, విశాల భారతి:** పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సంకెపల్లిగూడ సర్పంచ్ కుమ్మరి దర్శన్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని సంకెపల్లిగూడ, శేరిగూడ గ్రామాలల్లో చేవెళ్లకు చెందిన పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాల వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 215 మంది రోగులు పాల్గొన్నారు. వైద్య పరీక్షలు చేయించుకుని మందులు ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. గ్రామస్తులు తదితరులున్నారు.

# రైతు బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, విశాల భారతి:** పెద్ద శంకరంపేట్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సత్యనారాయణ ఇటీవల మరణించడంతో రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు భార్య వినోదకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చెక్కును అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ నాయకులు సాయిలు, సుభాష్, రమేష్, శంకర్, మహేష్ గౌడ్ ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily





# 'నా సామిరంగ' నుంచి దేవుడే సాంగ్ రిలీజ్

కింగ్ నాగార్జున అక్కినేని మోస్ట్ ఎవైటెడ్ సంక్రాంతి అట్రాక్షన్ 'నా సామిరంగ' కోసం ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. మొదటి పాట మెలోడియస్ చార్ట్‌బస్టర్ అయితే, టైటిల్ నంబర్‌గా ఉన్న రెండవ పాట మ్యాసీగా అలరించింది. ఈ రోజు, మూడవ సింగిల్ 'దేవుడే తన చేతితో' పాటని విడుదల చేశారు నాగార్జున, అల్లరి నరేష్ మధ్య ఉన్న స్నేహం గురించి హృదయాన్ని హత్తుకునే పాట ఇది. విజువల్స్ చిన్నప్పటి నుండి వారి బంధాన్ని చూపుతున్నాయి. వారి ప్రయాణం మనసుని కదిలించేలా వుంది. వారి బంధం చాలా బలంగా ఉంది. ఎంఎం కీరవాణి రాసిన సాహిత్యం స్నేహం గురించి గొప్పగా చెబుతుంది, శాండిల్య పిసాపాటి అద్భుతంగా ఆలపించారు. నాగార్జున, అల్లరి నరేష్ కెమిస్ట్రీ చాలా బాగుంది. నాగార్జున సరసన ఆశికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా, రాజ్ తరుణ్, మిర్నా మీనన్, రుక్సార్ ధిల్లాన్ ఇతర ముఖ్య తారాగణం.

# రామ్ చరణ్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ కోంబోలో ఎఆర్ రెహమాన్ మ్యూజిక్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తొలి చిత్రం సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'ఉప్పెన'తో జాతీయ అవార్డును గెలుచుకున్న యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ బుచ్చిబాబు సానతో చేతులు కలిపారు. ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌లో వచ్చే క్రేజీ సినిమా టెక్నికల్ స్టాండర్డ్స్ పరంగా అత్యున్నతంగా ఉండబోతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై అత్యంత భారీ బడ్జెట్, అత్యంత భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. బ్రేకింగ్ న్యూస్ ఏమిటంటే... ఈ మెగా వెంచర్ కోసం, ఆస్కార్‌విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు. బుచ్చిబాబు ఉప్పెన మ్యూజికల్ హిట్, రెండవ చిత్రం కూడా మ్యూజికల్ చార్ట్‌బస్టర్ కాబోతుంది. ఏఆర్ రెహమాన్ భారతీయ సినిమా చరిత్రలో అత్యంత విజయవంతమైన సంగీత దర్శకుల్లో ఒకరు. దేశవ్యాప్తంగా సంగీత ప్రియులలో మ్యాసీవ్ ఫాలోయింగ్ ఆయన సొంతం. ఆస్కార్ అవార్డును గెలుచుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమయ్యారు. రెహమాన్ సంగీతం విశ్వవ్యాప్తం. రెహమన్ సంగీతం ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం ప్రధాన ఆకర్షణగా ప్రేక్షకులని అలరించబోతుంది.

# గీతాంజలి మళ్ళీ వచ్చింది' ప్రేక్షకులు 100 శాతం శాటిస్పై అవుతారు చిత్ర సమర్పకుడు కోన వెంకట్



హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తోన్న హారర్ కామెడీ మూవీ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్ లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్. ఈ ఏడాది ప్రథమార్ధంలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమాను శివ తుర్లపాటి తెరకెక్కిస్తున్నారు. శనివారం ఈ సినిమాలోని క్యారెక్టర్స్‌ను పరిచయం చేసే ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో... ఎడిటర్ చోటా కె.ప్రసాద్ మాట్లాడుతూ ''ఈ సినిమాలో క్యారెక్టర్స్ భయపడుతుంటే మనం నవ్వుతుంటాం. మూవీలోని క్యారెక్టర్స్ నవ్వుతుంటే మనం భయపడుతుంటాం. కచ్చితంగా ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుంది'' అన్నారు. చిత్ర సమర్పకుడు కోన వెంకట్ మాట్లాడుతూ ''సాధారణంగా మనకు సముద్రంలో ముత్యాలు దొరుకుతుంటాయి. అలా నాకు అమెరికాలో దొరికిన ఆణిముత్యాలు ప్రవీణ్ లక్కరాజు, శివ తుర్లపాటి, మా లిరిసిస్ట్ శ్రీజో వంటి వారు దొరికారు. నేను షార్ట్ ఫిలిమ్ చేసినప్పుడు నాకు శివ తుర్లపాటి పరిచయం అయ్యారు. అప్పటి నుంచి తనతో జర్నీ చేస్తున్నాను. గీతాంజలి సినిమా చేసే సమయానికి నేను 45 సినిమాలకు వర్క్ చేసి ఉన్నాను. అంజలి, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ అందరూ ఎంతో ఇష్టంగా చేసిన సినిమా గీతాంజలి. సీక్వెల్ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' విషయానికి వస్తే సుజాత సిద్ధార్థ్ ఎంతో అడ్వాంటేజ్ అయ్యారు. ఈ సీక్వెల్ రావటానికి పదేళ్లు పట్టింది. సినిమాను ఏ ఎక్స్‌పెక్టేషన్స్‌తో అయితే ఆడియెన్స్ చూడటానికి వస్తారో దాన్ని మించి ఎంజాయ్ చేస్తారు. భాను కిరణ్, నందు రైటింగ్ పరంగా అద్భుతమైన డైలాగ్స్ రాశారు. సినిమాను అందరూ ఎంజాయ్ చేసి చేశారు. మా శివకు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' చాలా పెద్ద బ్రేక్ అవుతుంది. తను టాలీవుడ్‌లో ఫెంటాస్టిక్ డైరెక్టర్‌గా నిలుస్తారు. సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు.

# నాగార్జున గారితో సినిమా చేయడం నా అదృష్టం

: డైరెక్టర్ విజయ్ బిన్ని



కింగ్ నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకునిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నా సామిరంగ సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు విజయ్ బిన్ని విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు కావాలనే పరిశ్రమలోకి వచ్చాను. నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమా చూసిన తర్వాత అన్నీ క్రాఫ్ట్స్ బాగా చేశారు, కొరియోగ్రాఫర్ కి ఆ గ్రిప్ ఉంటుందని భావించి కొన్నాళ్ళు కొరియోగ్రఫీ వైపు వెళ్లాను. ఇంతకుముందు నాగార్జున గారికి పాటలు చేశాను. సినిమా కూడా చాలా హ్యాపీ గా చేసుకుంటూ వెళ్లాం. దర్శకుడిగా తొలి సినిమాని నాగార్జున గారితో చేయడం నా అదృష్టం. నాకు మొదటి నుంచి డైరెక్షన్ పైనే ఆసక్తి వుంది. కొరియోగ్రఫీ కూడా ఎక్కువ స్టోరీ టెల్లింగ్ వున్న పాటలు, మాంటేజస్ చేశాను. సరైన సమయంలో ఈ అవకాశం వచ్చింది. ఎక్కడ ఇబ్బంది లేకుండా అంతా సజావుగా జరిగింది. ముందు నాగార్జున గారితో ఒక సినిమా చేయాలని ఆయనకి కథ చెప్పాను. అప్పుడు ఆయన ఈ కథ గురించి చెప్పి ఈ ప్రాజెక్ట్ ని డైరెక్ట్ చేయమని చెప్పారు. అప్పుడు ఈ కథని వోన్ చేసుకొని నా స్టయిల్ లో చేశాను. ఈ సినిమాలో చాలా హైస్ వుంటాయి. వింటేజ్ నాగార్జున గారు కనిపిస్తారు. నేను నాగార్జున గారిని ఎంత డిఫరెంట్ గా చూపించాలని అనుకున్నానో అంత కొత్తగా ప్రజెంట్ చేశానని భావిస్తున్నాను. కీరవాణి గారు చాలా సపోర్ట్ చేశారు. ఎప్పుడూ కొత్త దర్శకుడిలా చూడలేదు. నేను కోరియోగ్రఫర్ ని కాబట్టి మ్యూజిక్ సెన్స్ వుంటుంది. ఆయనకి ఏదైనా చెప్పినా ఒక సెన్స్ తోనే చెబుతుంటాడని భావించేవారు. ఆయన సపోర్ట్ ని మర్చిపోలేను. ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు సూపర్ హిట్ అయ్యాయి. రాబోయే మూడు పాటలు కూడా వైరల్ అవుతాయి.నా సామిరంగా ఏఎన్ఆర్ గారి సినిమాలో ప్రజాధరణ పొందిన పాట. అది టైటిల్ అయితే బావుంటుందని అందరం కలసి తీసుకున్న నిర్ణయం ఇది. డైరెక్టర్ కావడం నా డ్రీం. ఆ డ్రీం కోసం చాలా కష్టపడ్డాను. సరైన సమయంలో ఈ చిత్రం వచ్చింది. దీనికి నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాను. కమర్షియల్ లోనే నా సొంత స్టైల్ ని ప్రయత్నించాను. అది ఖచ్చితంగా యూనిక్ గా వుంటుంది. ప్రేక్షకులకు నచ్చుతుంది. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. కావాల్సిన ప్రతిది సమకూర్చారు. అందుకే ఇంత సజావుగా సినిమా జరిగింది.

# త్రిష..సమంత.. ఇద్దరిలో ఎవరబ్బా ?

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కథానాయకుడి తమిళ దర్శకుడు విష్ణు వర్ధన్ `ది బుల్` అనే చిత్రాన్ని తెరకెక్కి స్తోన్న సంగతి తెలిసిందే. రెండు దశాబ్ధాల తర్వాత కరణ్ జోహార్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్ గా త్రిష ఎంపికైనట్లు ఇప్పటికే బాలీవుడ్ మీడియా సహా అన్ని మెయిన్ స్ట్రీమ్స్ లోనూ వైరల్ అయింది. చిత్ర వర్గా లనుంచి కూడా అది కన్పమ్ అన్నట్లే వచ్చింది. కానీ ఇప్పుడామె ఉందా? ఆమె స్థానంలో సమంతని తీసుకున్నారా? అన్న కొత్త డౌట్ రెయిజ్ అవుతోంది. ఎందుకంటే సల్మాన్ సరసన సమంతని ఎంపిక చేసినట్లు మరో వార్త తెరపైకి వచ్చింది. దీంతో సల్మాన్ సరసన అసలు హీరోయిన్ ఎవరు? అన్నది ఆసక్తికరంగా మారింది. త్రిషని ఎంపిక చేసారా? సమంతని తీసుకున్నారా? లేదక ఇద్దర్నీ ఎంపిక చేసారా? అన్న కొత్త చర్చ నెట్టింట మొదలైంది. త్రిష ఇప్పటికే బాలీవుడ్ లో `కట్టా మిట్టా`తో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమా తర్వాత మళ్లీ హిందీలో సినిమా చేయలేదు. ఆమెకి అవకాశాలు వచ్చి చేయలేదా? రాక చేయ లేదా? అన్నది తెలియదుగానీ...సౌత్ లో మాత్రం కొనసాగింది. ఇక సమంత కొన్నాళ్లగా బాలీవుడ్ అవకాశాల కోసం ఎంత సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుందో? తెలిసిందే. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ తర్వాత `సీటా డెల్` సిరీస్ లో ఛాన్స్ అందుకుంది. ఇండియన్ వెర్షన్ `సీటాడెల్` కి ఎంతో టఫ్ కాంపిటీషన్ ఉన్నా? అందులో సమంత ఛాన్స్ అందుకుని సర్ ప్రైజ్ చేసింది. మరి ఇప్పుడు `ది బుల్` లో త్రిషని పక్కకు నెట్టి! ఛాన్స్ తన్నుకుపోతుందా? అన్నది తెలియాలి. ప్రస్తుతం సమంత విశ్రాంతిలో ఉన్న సంగతి తెలిసిందే. `ఖుషీ` ప్రచారం ముగించుకుని అమ్మడు విదేశాలు చెక్కేసిన సంగతి తెలిసిందే. ఏడాది పాటు సినిమాలు చేయనని విరామం





# శ్రీరంగనీతులు టీజర్ విడుదల



యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగనీతులు. ఈ చిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది. ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి గారి ఆహ్లాదకరమైన పాత్ర చెప్పే మాటలతో ప్రారంభమై టీజర్ ఎంతో నేచురల్‌గా అనిపించే సంభాషణలతో, సన్నివేశాలతో ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కొనసాగుతుంది. ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాలకు ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సందర్భంగా దర్శకుడ చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్‌ను ఏ విధంగా వుంటున్నాయి అనేది ఈ చిత్రంలో వుండే పాత్రల ద్వారా చూపిస్తున్నాం. పినిమాలో వుండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి. కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్రమిది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు..ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర్శకుడు చిత్రాన్ని అందర్ని అలరించే విధంగా తెరకెక్కించాడు. తప్పకుండా చిత్రం అందరి ఆదరణ పొందుతుందనే వుంది అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.